RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 9 • సంచిక 5 • ఆగస్ట్ 2026 • వెల రూ.18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

## భావనలు



# నైపుణ్యం

## ప్రత్యేక సంచిక


RAMRAJ
COTTON
WHITE SHIRTS
PURE.
REFINED.
ICONIC.

RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

తనలోనున్న ప్రత్యేక నైపుణ్యమును అవగతం చేసుకుని
అనునిత్యం శిక్షణ పొందుతూ, దానిని అభివృద్ధి పరుచుకుని
అనుకున్నవిధంగా ఉన్నతిని పొంది సౌకర్యవంతంగా జీవించేందుకు దారి చూపించే

# నైపుణ్యం
## ప్రత్యేకసంచిక

అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందిస్తున్నందుకు
సంతోషిస్తున్నాము.



# గౌరవనీయులకు...



**నమస్కారం.**

ప్రతిభే అవకాశాలకు తాళంచెవి. ఎంతటి చీకటి కమ్ముకున్న పరిస్థితులలో ఉన్నప్పటికీ, ప్రతిభ ఉన్నట్లయితే ఖచ్చితంగా కాంతి రేఖలు మనపై పడుతుంటాయి. ప్రపంచములోని పలు సాధకుల జీవిత చరిత్రలను చదివితే, ప్రతిభను అభివృద్ధి చేసుకుని, వారు ఏవిధంగా పురోగమించారనే విషయం మనలను ఉత్సాహపరుస్తూ ఉంటుంది. ప్రస్తుత ఉదాహరణ, ఇటీవల జరిగిన ప్రపంచకప్ కాలిబంతాట పోటీలో ప్రప్రథమంగా పాల్గొన్న కేప్ వెర్డే అనేది చాలా చిన్న దేశం. ప్రపంచ కాలిబంతాట విషయంలో ప్రప్రథమ స్థానంలోనున్న బలమైన స్పెయిన్ జట్టును విపరీతంగా పరుగులు పెట్టించి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

మన హైదరాబాద్ మహానగరపు జనసంఖ్య సుమారు ఒక కోటి ఐదు లక్షలు అని ఇటీవల చేసిన సర్వేక్షణ సారాంశం. అదేవిధంగా మన అమరావతి - అర్బన్ ప్రాంతంతో కలిపి సుమారు 59 లక్షల జనసంఖ్య. అదేసమయంలో ఆఫ్రికా ఖండంలో అట్లాంటిక్ మహా సముద్రంలో ద్వీపంగానున్న కేప్ వెర్డే అనే దేశంలోని జనసంఖ్య ఐదు లక్షలు మాత్రమే. ఐరోపా దేశాలకు వలసవెళ్ళి కూలిపనులను చేయాలనేదే ఆ దేశప్రజలలో పలువురి కోరిక. ఎలాంటి ప్రత్యేక గుర్తింపులేని ఆ దేశానికి ప్రస్తుతం కాలిబంతాట ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందించింది. 1982 వ సంవత్సరంలోనే పద్ధతి ప్రకారం, కాలిబంతాట సంఘమును రూపొందించి, ప్రపంచకప్ పోటీలలో ఆడుకునేందుకు అర్హత పొందే ప్రయత్నాలను చేశారు. ఆ కల 2026 లో నెరవేరింది.


ప్రప్రథమంగా ప్రపంచకప్ పోటీలో పాల్గొంటున్న ఒక చిన్న జట్టు యొక్క మొదటి పోటీయే ప్రపంచ శ్రేణీకరణం (ర్యాంకింగ్) లో అగ్రగామిగా ఉంటుండే స్పెయిన్ జట్టుతో జరిగింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన క్రీడాబృందంతో, చాలా దారుణంగా ఓడిపోతారనే భావనతో ఎదురుచూస్తోన్న సందర్భములో, ప్రతిభావంతముగా ఆడుతూ ప్రపంచ దేశాలు తమవైపు తలత్రిప్పి చూసేవిధంగా చేసింది. ఆ చిన్న దేశానికి చెందిన క్రీడాబృందం. ముఖ్యంగా కేప్ వెర్డే జట్టు యొక్క గోల్ కీపర్ వోచినియా ఈ పోటీలో స్పెయిన్ క్రీడాకారులు ఖచ్చితంగా కొట్టిన ఏడు గోల్స్‌ను అత్యుత్తమంగా అడ్డుకుని అందరినీ ఆశ్చర్యంలో ముంచేశాడు. అందువలన స్పెయిన్ జట్టు గోల్స్ వేయలేకపోవడంతో ఆట సమస్థితికి చేరుకుంది. ఇటువంటి సమస్థితి అనేదే విజయానికంటే చాలా గొప్ప సాధనగా వేడుక చేయబడుతుంటుంది. క్రీడామైదానం నిండుగానున్న స్పెయిన్ జట్టు అభిమానులు, చిన్న దేశమైన కేప్ వెర్డే జట్టు యొక్క క్రీడానైపుణ్యాన్ని ఆశ్చర్యంతో అభినందించారు.

ఇంతకీ గోల్‌కీపర్ వోచినియా యొక్క వయస్సు 40. క్రీడల నుంచి బయటపడి విశ్రాంతి తీసుకునే వయస్సులో, ఆయనకు ప్రపంచకప్ కాలిబంతాట పోటీలో ఆడేందుకు మొదటి అవకాశం లభించింది. ఒకే రాత్రిలో, ప్రపంచ కాలిబంతాట అభిమానులను ఆకర్షించి, తమ దేశ ప్రజల హృదయాలలో హీరోవలె స్థానాన్ని సంపాయించాడు వోచి నియా. పోటీ ప్రారంభమయ్యేముందు స్పెయిన్ దేశపు జట్టుతో ఏదో ఒక ఆఫ్రికన్ దేశపు జట్టు ఆడుతుందనే విషయం తప్ప వేరే ఏ ఒక్క విషయం తెలియదు. పోటీ ముగిసిన మరుక్షణం నుంచి ప్రపంచ మ్యాప్‌లో ఒక చిన్న చుక్కలాగ కనబడుతుండే కేప్ వెర్డే ద్వీపాన్ని గురించి తెలుసుకునేందుకు కొన్ని లక్షలమంది అంతర్జాలములో ఆసక్తితో వెదికారు. ప్రతిభావంతులను ఈ ప్రపంచము ఏవిధముగా కీర్తిస్తుందనేదానికి ఇదొక వర్తమానకాలపు అత్యుత్తమ ఉదాహరణ.

చదువు అనేది ఒక మనిషి యొక్క జ్ఞానసంపదను, ప్రతిభను అభివృద్ధి చేసేందుకేనని ఉంటున్నప్పుడు, ఆ చదువు ఒకరి యొక్క జీవితాన్నే మార్చేస్తుందని విశ్వసించాము. ఇవాళ మార్కులు మాత్రమే కొలమానంగా మారిన స్థితిలో, ప్రతిభ వెనక్కి నెట్టివేయబడి భారత దేశం వంటి అభివృద్ధి చెందుతోన్న దేశాలు తడబడుతున్నాయి. ఎల్.కే.జీతో మొదలై ఇంజినీరింగ్ డిగ్రీని పొందేంతవరకు లక్షల లెక్కన ఖర్చు చేసి చదువుకున్నవారు, ఉద్యోగ అవకాశాలను పొంద డములో నానా అవస్థలు పడుతున్నారు. పారిశ్రామిక సంస్థలకు పట్టా దారులే లభిస్తున్నారు తప్ప, ఆ పట్టాకి సంబంధించిన నైపుణ్యము కలిగినవారు లభించడం లేదు. స్థానిక సంస్థల నుంచి బహుళజాతి సంస్థల వరకు, నైపుణ్యము కలిగినవారు ఉద్యోగాలకు లభించడం లేదనే విషయం కొనసాగుతోంది.

'జోహో' (Zoho) వంటి సంస్థలు 'మాకు పట్టాదారులు అక్కర లేదు. పాఠశాల చదువు ముగించినవారికి, మాకు అవసరమయ్యే నైపుణ్యాన్ని శిక్షణ ద్వారా అందించి, ఉద్యోగాలలో చేర్పించుకుంటాం' అంటూ కొత్త ప్రయత్నాలను మొదలుపెడుతున్నాయి. ఇంకా పలు బహుళజాతి సంస్థలు ఉద్యోగాలకు వ్యక్తులను ఎంపిక చేసిన పిదప, ప్రత్యేక నైపుణ్యత కోసం శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నాయి.

ఒక వ్యక్తి లేక సంస్థ విజయాన్ని పొందేందుకు ప్రతిభే మూలధనం. చదువును ముగించి ఉద్యోగం కోసం వెదుకుతుండేవారు కోట్లలెక్కన ఉన్నారు. నిపుణులు కొరత వలన పారిశ్రామిక రంగం నానాఅవస్థలు పడుతోంది. 'చదువు అనే జ్ఞానసంపదను, ప్రతిభను కల గలపి అభివృద్ధి చేయవలసినది'అనే విషయాన్ని మనం అవగతం చేసుకోవాలి. మార్కులనేవి కళాశాలలో సీటును పొందేందుకు సాయపడవచ్చు. ఉద్యోగ అవకాశాన్ని పొందేం దుకు, దొరికిన ఉద్యోగంలో పురోగమన దిశగా పయనించేం దుకు ప్రతిభే మూలధనం. ఒకతను ఈత కొట్టడం ఎలాగనే విషయాన్ని వివరించే పుస్తకాన్ని బాగా చదివివుండవచ్చు. పుస్తకంలోని విషయాలకు సంబంధించి ఎలాంటి ప్రశ్నను



The Culturepreneur

అడిగినప్పటికీ క్షణమాత్రంలో తగిన జవాబును చెప్పవచ్చు. దానిని నమ్ముతూ అతను నదిలో దూకేందుకు కుదరదు. అందుకోసం ఈతకు సంబంధించిన తగిన శిక్షణను పొంది, నీటిలో ఈదటాన్ని అలవాటు చేసుకోవాలి. ఒక్కొక్క నదీప్రవాహానికి తగినవిధంగా నైపుణ్యముతో ఈదగలిగిన ప్రతిభను అతను పొందాలి.

అంబానీ పారిశ్రామిక సంస్థలను నెలకొల్పిన ధీరూబాయ్ అంబానీ, కళాశాలలో చదువుకుని పట్టాను పొందలేదు. ఒకానొక గల్ఫ్ దేశంలోని పెట్రోల్‌బంకులో ఉద్యోగం చేయడం జరిగింది. ఆయనకు లెక్కలో, సాంకేతిక పరిజ్ఞానమో అంతగా తెలియదు. కానీ, మనుషుల యొక్క అవసరాలను అవగతం చేసుకునే ప్రతిభ ఉన్నది. దొరికిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకోవడము, లేని అవకాశాలను రూపొందించుకోగల ప్రతిభ ఉన్నది. నిరంతర కృషితో రేయింబవళ్ళు శ్రమించేందుకు ఆయన సిద్ధంగా ఉంటుండేవారు. పారిశ్రామిక రంగా నికే చెందిన రిస్క్ తీసుకోగల ధైర్యమూ ఉంది. ఇవన్నీ ఆయనను విజయవంతమైన పారిశ్రామికవేత్తగా మార్చివేశాయి. ఒక వ్యక్తి యొక్క పురోభివృద్ధికి మాత్రమే కాకుండా దేశం యొక్క అభివృద్ధికీ నైపుణ్య ముతో కూడిన మానవ వనరులు అత్యంతావశ్యకం.

ఐక్యరాజ్యసమితి ఒక్కొక్క సంవత్సరం జూలై 15 వ తేదీని 'ప్రపంచ యువత నైపుణ్యముల దినోత్సవం' (World Youth Skills Days) ను వేడుకగా జరిపిస్తోంది. ప్రతిభాపాటవాలతో కూడిన యువతరమే ప్రపంచములోని దేశాల యొక్క అభివృద్ధిని పెంపొందిస్తుందనే విషయాన్ని నొక్కి చెబుతూ, ఒక్కొక్క సంవత్సరం లక్ష్యాలను నిర్ణయించుకోవలసినదిగా చెబుతోంది. ఏ.ఐ. సాంకేతికత దైనందిన జీవితంలో ఒక భాగంలాగ మారిపోతోన్న నేటి పరిస్థితులలో, ఉద్యోగ అవకాశాలలో తలక్రిందులైన మార్పులు జరుగబోతున్నాయి. ఒక మనిషి ఇంకొక మనిషి యొక్క ప్రతిభతో పోటీపడే పరిస్థితులు మారిపోయి, సాంకేతికతతో పోటీపడవలసి వస్తోంది.

నైపుణ్యం అనేది విద్యార్థి అయితే, శిక్షణే అత్యుత్తమ ఉపాధ్యా యుడు. ఒక్కొక్క వ్యక్తికి ఒక ప్రత్యేకత ఖచ్చితంగా ఉంటుంది. మనం చేయవలసినది, మన యొక్క ప్రతిభను గుర్తించడం, అది అరిగి పోకుండా, స్తంభించిపోకుండా, నేటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కఠినమైన శిక్షణల ద్వారా అభివృద్ధి చేసుకుంటూ పురోగమించడమే. కాబట్టి మన రంగానికి చెందిన ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకుని జీవిత ములో ఉన్నత శిఖరాలను చేరుకుందాము.


**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్.నాగరాజన్**

**వ్యవస్థాపకులు**

**రామ్‌రాజ్ కాటన్**



# నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునేందుకు మార్గాన్ని వెదకండి!

తరుణ్ కంప్యూటర్‌తో బిజీగా ఉండగా, కాలింగ్‌బెల్ మ్రోగింది. అమ్మ తలుపు తెరిచింది. ప్రక్కింటావిడ చేతుల్లో తీపిపదార్థాలతో నిలబడివుంది. ‘‘కాలేజ్ ముగించిన మా అబ్బాయికి ఉద్యోగం దొరికింది’’అని చెప్పి, ఒక పెద్ద బహుళజాతి సంస్థ పేరును చెప్పింది. ‘‘సంవత్సరానికి 12 లక్షల రూపాయల జీతం’’అంటూ గర్వాతిశయముగా చెప్పింది. అమ్మ, శుభాకాంక్షలను చెప్పగానే, ‘‘అద్సరే, మీ అబ్బాయి ఏదైనా ఇంటర్వ్యూకి రెడీ అవుతున్నాడా?’’అని ప్రశ్నించింది. ‘‘లేదు, తను ఒక కొత్త ప్రోగ్రామింగ్‌ను చేస్తున్నాడు’’అని అమ్మ చెప్పగానే, ‘‘అవును, ఎప్పుడూ కంప్యూటర్‌లో గేమ్స్‌ను ఆడుతుంటే ఉద్యోగం ఎలాగ దొరుకుతుంది? మా అబ్బాయిని చూసి నేర్చుకోమని చెప్పండి’’అంటూ ఆమె తరుణ్‌ని ఎగతాళి చేసి వెళ్ళింది. అందుకోసమే ఆమె వచ్చిందనే విషయం తరుణ్ తల్లికి అర్థమయ్యింది.

ఒక సంవత్సరం తరువాత అదే ప్రక్కింటావిడ శోకవదనంతో వచ్చింది. ‘‘మా అబ్బాయికి ఉద్యోగం పోయింది’’ అంటూ శోకతప్త హృదయంతో చెప్పింది. ఆమె మాటలను వినిన తరుణ్, ‘‘మీ అబ్బాయికి ప్రోగ్రామింగ్‌లో ఏమాత్రం తెలుసుననే విషయాన్ని గురించి నా దగ్గరకు వచ్చి మాట్లాడమని చెప్పండి. నా కంపెనీలో ఉద్యోగాన్ని ఇస్తాను’’ అని చెప్పాడు. ఆ ప్రక్కింటావిడకు విషయం అర్థంగాకపోవడంతో సందిగ్ధతతో చూస్తుండగా, ‘‘నేను ఒక కంప్యూటర్ కంపెనీని నడుపుతున్నాను. చాలా ప్రాజెక్టులు చేస్తున్నాము. మా కంపెనీలో 120 మంది పని చేస్తున్నారు’’అని వివరించాడు తరుణ్. అతను ఇంతకాలంపాటు కంప్యూటర్ ముందు కూర్చుని ఏమి చేశాడనే విషయం ఇప్పుడే ఆ ప్రక్కింటావిడకు అవగతమయ్యింది.

ఇతరులకంటే ఏదో ఒక నైపుణ్యంతో ఉన్నతంగా ఉంటుండేవారికి ఈ ప్రపంచంలో అన్ని ద్వారాలు సులభంగా తెరువబడుతుంటాయి. ఆ నైపుణ్యం అనేది ఏమిటి? దానిని ఎలా అభివృద్ధి పరుచుకోవాలి?

ఒకరు, తమ జీవితపర్యంతం ఒక విషయంలో చేస్తుండే అభ్యసనం, తద్వారా అతనికి లభించే అనుభవం, ఆ విషయాన్ని అతను చేస్తుండే వైనం, ఇవన్నీ కలగలసి అతనికి అద్భుతమైన నైపుణ్యాన్ని అందిస్తున్నాయి. దానిని అతను ఏవిధంగా అభివృద్ధి చేసుకుంటాడనే విషయాన్ని అనుసరించే, అతడిని ఇతరుల నుంచి విభిన్నంగా చూపిస్తుంటుంది. ఈ విషయాన్ని చక్కగా అర్థం చేసుకుని, ఒక ప్రత్యేకమైన రంగంలో నిపుణునిగా మారుతుండే ఒకరికి అన్నివిధాలైన అవకాశాలు లభిస్తుంటాయి.

ఒకరు, తన వ్యక్తిగత జీవితములో, ఉద్యోగ జీవితములో పలు విధాలైన నైపుణ్యాలను తెలియజేయాల్సివుంటుంది. ఈ రెండూ కలసి

నప్పుడే అతనికి మంచి పేరు, పురోభివృద్ధి లభిస్తుంది. ఎంతటి గొప్ప ప్రతిభావంతునిగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత జీవితంలో క్షమశిక్షణలేని ఒకరని ఏ ఒక్కరూ ఇష్టపడరు. వ్యక్తిగత జీవితంలో క్రమశిక్షణతో ఉంటుండే ఒకరికి సగటు ప్రతిభ మాత్రమే ఉన్నట్లయితే, 'అతను మంచివాడు, అతను గొప్పవాడు'అని చెబుతూ ఒక ప్రక్కకు నెట్టి వేస్తుంటారు. కాబట్టి ఈ విషయంలో తగిన శ్రద్ధాభక్తులతో ఉండాలి. ఏమాత్రం అశ్రద్ధ తగదు.

పలువిధాలైన నైపుణ్యాలను కలిగిన వ్యక్తినే అన్ని సంస్థలు ఇష్ట పడుతుంటాయి. అందుకనే ఒకరు, తన యొక్క ప్రత్యేకమైన నైపుణ్యాలను మరియు ఆ రంగానికి చెందిన నైపుణ్యాలు అంటూ రెండింటినీ పేర్కొనడం అత్యంతావశ్యకం. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తోన్న వారికి ఈ రెండు నైపుణ్యాలు ఉన్నాయా? అనే విషయాన్ని సంస్థలు పరిశీలిస్తుంటాయి. సరైన నైపుణ్యములతో ఉంటుండేవారికి వెంటనే ఉద్యోగం లభిస్తుంటుంది. అతను నైపుణ్యాన్ని వ్యక్తీకరిస్తున్నప్పుడు త్వరితంగా సదరు సంస్థలో పదోన్నతి లభిస్తుంటుంది. అతని యొక్క ప్రతిభ ఆ సంస్థకు ఉపయుక్తంగా ఉంటుంది. కొత్త కొత్త పద్ధతులు,



నూతన సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో అతను సంస్థ యొక్క గౌరవాన్నిపెంచుతుంటాడు., అభివృద్ధికి తోడ్పడుతుంటాడు. నైపుణ్యములతోనున్న ఒకరు, తోటి ఉద్యోగులకంటే ఉన్నతముగా గౌరవించబడుతుంటారు. అటువంటి వ్యక్తులను పనిలో పెట్టుకున్న సంస్థలు, తమ యొక్క పోటీ సంస్థలకంటే వేగాతివేగంగా అభివృద్ధి చెందుతుంటాయి.

ఒకరి యొక్క ప్రత్యేకమైన నైపుణ్యాలు అనేవి, అతను ఎటువంటి ఉద్యోగంలో ఉన్నప్పటికీ, ఎలాంటి పరిశ్రమను చేసినప్పటికీ ముఖ్యమైనవి. ఆ యా నైపుణ్యములే అతని యొక్క వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుతుంటాయి. అతను ఏవిధంగా కార్యనిర్వహణ చేస్తుంటాడు, ఒక పనిని చేయడానికి ఎంత సమయాన్ని ఖర్చు చేస్తుంటాడు, తోటివారితో ఏ విధంగా ప్రవర్తిస్తుంటాడు, తన భావోద్వేగాలను ఏవిధముగా వ్యక్తీకరిస్తుంటాడు అనేవిధంగా పలు విషయాల్ని తీర్మానిస్తుంటాయి. ఆవిధముగా ఒకరికి ప్రాథమికంగా కొన్ని నైపుణ్యాలు అత్యంతావశ్యకం.

ఒక ప్రాథమిక నైపుణ్యం, నిజాయితీ, చేతలకు - మాటలకు తేడా లేకుండా ప్రవర్తించాలి. అప్పుడే ఒకరు మాట్లాడుతుండే మాటలకు గౌరవం లభిస్తుంటుంది. ఎదుటివారితో ఏవిధంగా మాట్లాడుతున్నామనే విషయం కూడ ముఖ్యాతిముఖ్యం. మర్యాదపూర్వకమైన మాటలతో ఏ విషయం గురించి అయినా స్పష్టంగా మాట్లాడుతుండేవారిని అందరూ ఇష్టపడుతుంటారు. అందరితో మర్యాదగా ప్రవర్తించడం, తోటివారిని ఉత్సాహపరుస్తుండటం, బృందంలాగ కలగలసిపోయి ఎటువంటి సందిగ్ధత లేకుండా పనిచేయడం, ఎటువంటి పరిస్థితులలోనైనా తగినవిధంగా ప్రవర్తించడమనేది ప్రధాన లక్షణాలు.

సమయపాలనలో ఖచ్చితంగా ఉండటం, పనులను వాయిదా వేయకుండా చేసి ముగించడము, ఎటువంటి సమస్యలనైనా, అభిప్రాయ భేదాలనైనా చర్చించి పరిష్కరించడము, అందరిలాగ ఆలోచించకుండా విభిన్నముగా ఆలోచిస్తూ నిర్ణయాలను తీసుకోవడము, తప్పులు జరిగినప్పుడు కృంగిపోకుండా, వాటి ద్వారా తగిన పాఠాలను నేర్చుకునేందుకు సిద్ధంగా ఉండటం, నాయకత్వ లక్షణాలతో ప్రవర్తించడం అనేవి కూడ ప్రధాన నైపుణ్యాలు.

పని లేక పరిశ్రమ నిమిత్తం ఒక్కొక్కరికీ ఒక్కొక్క విధమైన నైపుణ్యము అవసరమవుతుంటుంది. వారి యొక్క రంగాలకు తగిన విధముగా అవి మారుతుంటాయి. సంస్థ యొక్క ఆదాయం ఖర్చులను గురించిన లెక్కలను చూస్తుండే ఒకరికి అక్కౌంటింగ్‌కు సంబంధించిన ప్రాథమిక విషయాలు, ఎక్సెల్ వంటి సాఫ్ట్‌వేర్‌లు, లెక్కలను గురించిన ప్రాథమిక విషయాలన్నీ తెలిసివుండాలి. వాటిని, అతను ఎంత క్షుణ్ణముగా తెలుసుకునివున్నాడనే విషయాన్ని అనుసరించి, అతను వేగంగా పనులను చక్కబెట్టేందుకు కుదురుతుంటుంది.

ఒక విదేశంలో వ్యాపారం చేస్తుండే సంస్థకు చెందిన ఒక ఉద్యోగి, ఆ విదేశీభాషను చక్కగా నేర్చుకుని ఉన్నట్లయితే, ఆ సంస్థలో అతనికి అధికమైన గౌరవమర్యాదలు లభిస్తుంటాయి. ప్రాథమికంగా ఆంగ్లములో సరళంగా మాట్లాడుతుండటం కూడ ఒక ముఖ్యమైన ప్రతిభే. ఉత్తర భారతదేశం నుంచి ఎక్కువసంఖ్యలో కార్మికులు దక్షిణాదిన పనులను చేయడానికి వస్తోన్న నేపథ్యములో, వారికి అర్థమయ్యే విధంగా హిందీలో మాట్లాడటం కూడ ఒక ప్రత్యేకమైన నైపుణ్యమే! విక్రయాల శాఖలో వస్తువులను విక్రయించే విక్రేతగా పని చేస్తుండే ఒకరికి, తమ సంస్థ యొక్క ఉత్పత్తులను గురించి గౌరవప్రదంగా వివరించి, వ్యాపారం చేయగల నైపుణ్యము కావాలి.

ఈ ప్రపంచం, పోటీ ప్రపంచంలాగ మారిపోతోంది. మనుషులు ఒక రోజంతా చేస్తుండే ఒక పనిని, కొన్ని నిముషాలలో ముగిస్తుండే సాంకేతికత వచ్చేసింది. ఈ స్థితిలో ప్రత్యేకమైన నైపుణ్యమే ఒకరిని తోటి వ్యక్తుల నుంచి, సాంకేతికతల నుంచి విభిన్నముగా చూపిస్తూ ఉంటుంది. సరైన నైపుణ్యములను వెదికి పట్టుకోండి. మీ యొక్క ప్రత్యేకమైన నైపుణ్యమే, మీ యొక్క పురోగతికి తగిన మార్గాన్ని చూపిస్తుంటుంది! ●



## సమయాన్ని వృథా చేయలేదు!

ఒక గ్రామంలో అత్యుత్తమంగా కత్తులను తయారు చేసే ఒక యువకుడు ఉన్నాడు. అతను తయారుచేసి అందించే కత్తులు, ఎన్ని సంవత్సరాలైనప్పటికీ, ఎన్ని యుద్ధరంగాలకు వెళ్ళి వచ్చినప్పటికీ పదునును కోల్పోవు. చూసేందుకు చక్కగా, పట్టుకునేందుకు సౌకర్యవంతంగా ఉంటుండే ఆ కత్తులను చేత్తో పట్టుకుంటే చాలు, ఏ ఒక్క వీరునికైనా ఆత్మవిశ్వాసం పెరుగుతుంటుంది. అందువల్లనే రాజ్యంలోని సైనికవీరులందరూ అతను తయారుచేసే కత్తులను ఇష్టపడి కొనుక్కుంటుంటారు. అతని కీర్తిప్రతిష్ఠలు వేగాతివేగంగా రాజ్యమంతటా వ్యాపించి, ఆ రాజ్యానికి చెందిన సైన్యాధిపతి వరకు అందరూ అతని దగ్గర కత్తులను కొనుక్కున్నారు.

ఎక్కడో మారుమూల గ్రామములో వుంటూ, రాజ్యంలోనే అత్యుత్తమ కత్తులను తయారుచేసే ప్రతిభను కలిగిన అతడిని ఒకసారి ఆ రాజ్యం యొక్క మహారాజు, తన రాజభవనానికి పిలిపించాడు. ''ఏవిధంగా ఇంతటి ప్రతిభను పొందేవు?'' అని ప్రశ్నించాడు.

అందుకు సదరు యువకుడు, ''ఇది చాలా తేలికైన విషయం మహారాజా! నా చిన్న వయస్సు నుంచే నాన్నగారి కార్ఖానాను చూస్తూ పెరిగాను. సహజంగా ఈ వృత్తిని ఇష్టపడటం మొదలుపెట్టాను. ఒక్కొక్క కత్తిని మనఃపూర్వకంగా చేస్తుంటాను. ఈ వృత్తికి సంబంధించినంతవరకు, మన రాజ్యంలోనే అత్యుత్తమునిగా మారాలని దృఢంగా నిశ్చయించుకున్నాను. అందుకు సంబంధించిన సూక్ష్మ విషయాలన్నింటినీ నేర్చుకున్నాను. ఈ వృత్తి తప్ప, వేరే ఏ ఒక్క వృత్తివైపుకు నా దృష్టిని మళ్ళించలేదు. కత్తి తయారీకి సంబంధంలేని ఏ ఒక్క విషయానికోసం నా యొక్క సమయంలో ఒక్క నిముషాన్ని కూడ వృథా చేయలేదు. అదే నా విజయ రహస్యం''అంటూ వివరించాడు.

## 10 సంవత్సరాల కృషి!

ప్రస్తుతం 20 లేక 30 యేళ్ళ ప్రాయంలోనున్న ఒక యువకుడు, తదనంతర 10 సంవత్సరాలలో నిరంతరకృషితో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, జీవితంలో పురోగతిని పొందేందుకు ఏం చేయాలి?



- ప్రాతఃకాలాన్నే నిద్రలేవండి. మిగతావారి కంటే మీకు అధిక సమయం లభిస్తుంటుంది. శారీరక ఆరోగ్యం కోసం వ్యాయామాన్ని చేయవచ్చు. మనస్సును బలపరుస్తుండే యోగ వంటి అభ్యాసాలను చేసేందుకు ప్రాతఃకాలాన్ని ఉపయోగించుకోండి. ఇది దైనందిన అలవాటుగా మారిపోయినట్లయితే, మీ యొక్క జీవితం ఆనందమయంగా మారిపోతుంటుంది.
- నైపుణ్యం అనేది మీకు కీర్తిప్రతిష్ఠలను లేక డబ్బులను లేక ప్రముఖులతో స్నేహబంధాలను అందించాలి. మిమ్మల్ని ఇతరుల నుంచి విభిన్నంగా చూపిస్తుండేది ఈ విషయమే. ఆవిధంగా ప్రత్యేకమైన నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోండి.
- మీరు ఏ రంగంలో ఉన్నప్పటికీ, ఆ రంగానికి సంబంధించిన విషయాల్ని వెదికి, అవగతం చేసుకోవాలి. పుస్తకపఠనం, అంతర్జాల వేదికలలో వార్తలను చదవడం, అనుభవజ్ఞులతో మాట్లాడటం అంటూ మీ యొక్క అన్వేషణను కొనసాగించండి. ఆ తదనంతరం మీరు ఒక సగటు వ్యక్తిగా ఉండరు.
- మీరు నేర్చుకున్న విషయాలను ఉపయోగించకుండా ఉండటమనేది అర్థవంతమైన విషయం కాదు. వాటిని ఉపయోగించుకుంటూ మీ యొక్క రంగంలో పురోగమించేందుకు ప్రయత్నించండి. దృఢచిత్తంతో కార్యనిర్వహణ చేస్తుండేవారు, ఇతరులకంటే సులభంగా పురోగతిని సాధిస్తుంటారు.
- ఎనిమిది గంటలపాటు శ్రమించి, అందుకునే జీతంలో జీవితాన్ని కొనసాగించుకున్నట్లయితే, అదొక సాధారణమైన జీవితంలాగానే ఉంటుంటుంది. మీలోనున్న ఒక ప్రతిభను ఉపయోగించుకుంటూ, అదనంగా సంపాయించేందుకు ప్రయత్నించండి. లేకపోతే మీ డబ్బులను చక్కగా పెట్టుబడి పెట్టి, అదనంగా సంపాయించేందుకు ప్రయత్నించండి.

## ''ఇతరులు తీర్మానించకూడదు!''



పూజిత ఉంటుండేచోటు నవ్వుల సందడితో ఉంటుంటుంది. పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోన్న విద్యార్థిని అయినప్పటికీ, అన్ని విషయాలను గురించి ఆశావహ దృక్పథంతో, హాస్యాన్ని జోడించి మాట్లాడుతుంటుంది. అటువంటి పూజిత ఇప్పుడు శోకవదనంతో కనిపించింది. తన కూతురు శోకవదనాన్ని చూసిన పూజిత తల్లి, ఆందోళనతో విషయమేమిటని అడిగింది. ''నేను నైలాన్ దారాలతో రకరకాలైన వస్తువులను చేసేది నీకు తెలుసుకదా అమ్మా. ఆవిధంగా చాలా అందంగా గాజులను తయారు చేసుకుని చేతులకు తొడుక్కుని వెళ్ళాను. మా తరగతిలోని ఒక అమ్మాయి ఆ గాజులను లాగేసి, 'ఇవి చెత్తలాగ ఉన్నాయి'అంటూ వాటిని కిందపడేసి తొక్కి తొక్కి పనికిరాకుండా చేసింది''అని చెప్పి ఏడ్చింది పూజిత. వెంటనే ఆ తల్లి, ''అది సరే, ఆ గాజులు నీకు ఎలాగ అనిపించాయి?''అని ప్రశ్నించింది. పూజిత, ''చాలా బాగున్నాయి''అని చెప్పింది. ''ఆ విషయాన్ని మాత్రం నమ్ము. నువ్వు చేసే పనులు బాగా లేదంటూ ఇతరులు తీర్మానించకూడదు''అంటూ కూతురుని సమాధానపరిచింది ఆ తల్లి.

ఆ తదనంతరం పూజిత, నైలాన్ దారాలతో వివిధ రకాలైన అలంకరణ వస్తువులను తయారుచేయడం మొదలుపెట్టింది. విడిగా ఒక ఇన్‌స్టాగ్రామ్ పేజీని మొదలుపెట్టి, దాని ద్వారా తను చేసిన వస్తువులను విక్రయించడం మొదలుపెట్టింది. ఎంతోమంది ఆమె ఉత్పత్తులను ఇష్టపడి కొనుక్కోవడం మొదలుపెట్టారు. అలంకరణ వస్తువులు, దుస్తులు అంటూ పాఠశాల చదువును ముగించడానికి ముందుగానే ఆమె ఒక పారిశ్రామికవేత్తగా మారింది. కారణం, తన ప్రతిభను ఇతరులు తీర్మానించడం ఆమె అనుమతించలేదు.



## నైపుణ్యాన్ని పెంపొందించే మార్గాలు!

- పరిష్కారం లేని సమస్య అంటూ ఏదీ లేదు. ప్రస్తుతం మీరు ఎదుర్కొంటోన్న సమస్య ఏదైనప్పటికీ, దానిని పరిష్కరించేందుకైన మార్గం మీ కళ్ళెదుటే ఉంది.
- ఈరోజు మిమ్మల్ని తలక్రిందులుగా దొర్లిస్తుండే ఏ సమస్య అయినప్పటికీ, ఓడిపోయినట్లుగా భావించవద్దు. దేనినైనా మార్చివేయగల ప్రతిభ, ఆత్మవిశ్వాసం మీలో ఉంది.
- మీ గురించి మీరు ఏవిధంగా ఊహించుకుంటున్నారనేదే మీ యొక్క సంతోషాన్ని బాధిస్తుంటుంది. మిమ్మల్ని మీరు, ఒక గౌరవనీయమైన వ్యక్తిగా భావించండి. ఆత్మన్యూనత భావన వద్దు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు.
- ఎదుటివారు కురిపిస్తుండే దారుణమైన విమర్శలను అలక్ష్యం చేయండి. అవి మిమ్మల్ని సరిదిద్దేందుకు చెప్పబడటం లేదు. అవి మిమ్మల్ని ఇబ్బంది పెడుతూ, మిమ్మల్ని పడగొట్టేందుకు విసిరివేయబడుతోన్న బాణాలు.
- మిమ్మల్ని సంతోషపరుస్తుండే విషయాలతో, తగిన సలహాలను ఇస్తుండే ఆప్తమిత్రులను ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దు.
- డబ్బులు మరియు వస్తువులతో మిమ్మల్ని చపలత్వానికి గురి చేస్తుండే పరిస్థితుల నుంచి దృఢచిత్తంతో దూరంగా జరగండి. మీరు వాటిని సంపాయించే రోజులు ఖచ్చితముగా వస్తాయి.
- మీరు సాధించాలనుకుంటున్నది ఏదైనప్పటికీ, అందుకోసం రిస్క్ తీసుకోవడం అనే విషయంలో ఏమాత్రం వెనుకాడవద్దు.




# కార్యనిర్వహణలో నైపుణ్యాన్ని పొందేందుకు 10 మార్గాలు!

ఒక సంస్థకు నాయకత్వాన్ని వహిస్తుండే కార్యనిర్వాహకునికి మాత్రమే కార్యనిర్వహణ నైపుణ్యము అవసరమని అనుకోవద్దు. కుటుంబం, ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం, చదువు అంటూ ఏ చోటనైనా అందరికీ కార్యనిర్వహణ నైపుణ్యం ఒక ముఖ్యమైన పద్ధతిగా అవసరమవుతోంది. సమయపాలన గురించి ఏమంతగా తెలియని విద్యార్థి, మంచి మార్కులు పొందేందుకు కుదరదు. డబ్బులను నిర్వహణ చేయడం తెలియని వ్యాపారి, మంచి లాభాలను పొందేందుకు కుదరదు. ఈవిధంగా ఒక్కొక్కరోజు చక్కగా కార్యనిర్వహణ చేస్తూ మంచి ఫలితాలను పొందేందుకు ఈ పది మార్గాలు ఉపయోగపడుతుంటాయి...

- అన్ని పనులను మీరే చక్కబెట్టాలని అనుకోవద్దు. పనులను అందరితో పంచుకోండి. ఎక్కడైనాసరే, సమిష్టి కృషి విజయాన్ని అందిస్తుంటుంది.
- పనికి సంబంధించిన స్పష్టమైన విషయాలు, మీతో కలసిపోయి పని చేస్తుండేవారందరికీ తెలియాలి. ఒక విషయాన్ని అరకొరగా వివరించి, వారు అంకితభావంతో పనులను ముగిస్తారని అనుకుంటూ ఎదురుచూడవద్దు.
- ఎటువంటి ఆలోచన అయినప్పటికీ, దానిని కార్యరూపంలోకి మార్చేందుకు పలువిధాలైన పద్ధతులను గురించిన అన్వేషణ చేయండి. వాటిలో ఏది ఉత్తమమైనదనే విషయాన్ని గురించి బాగా ఆలోచించిన పిదప అమలుపరిచేందుకు మీ వంతు ప్రయత్నాలను చేయండి. ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ తగదు. వాయిదాలు వేయడం కూడ తప్పు.
- యుద్ధానికి బయలుదేరుతుండే వైమానికులు కూడ ఏదైనా ప్రమాదంఎదురైతే, ఎలా ఎదుర్కోవాలనే విషయమై భద్రతకోసం పారాచ్యూట్‌ను ధరిస్తుంటారు. అపజయాలు ఎదురైనప్పుడు, పెద్దగా బాధింపు లేకుండా ఉండేందుకు తగిన పథకాన్ని చక్కగా రూపొందించుకోండి.
- మీరు ఒక విషయాన్ని గురించి పథక రచన చేస్తున్నారు. మీకంటే అనుభవశాలియైన ఒక మిత్రుడు సాయపడేందుకు వస్తున్నట్లయితే, అతని సలహాను వినండి. ఆ పథక రచనకు సంబంధించి ఏ సందేహాలనైనా ఆయనను అడిగి సందేహనివృత్తి చేసుకోవాలి.
- అనుభవాలకంటే అత్యుత్తమ ఉపాధ్యాయుడు వేరెవ్వరూ ఉండేందుకు కుదరదు. మీ యొక్క అనుభవాల ద్వారా, ఎదుటివారి అనుభవ పాఠాల నుంచి బాగా నేర్చుకోండి.
- ఏ ఒక్క పనినైనా చేసేందుకు రంగంలోకి దిగినప్పుడు, దానిని మనఃస్ఫూర్తిగా చేయండి. 100 శాతం కృషి చేయండి.
- కార్యనిర్వహణ అనేది నిరంతర అభ్యసనం ద్వారా మెరుగుపరుచుకుంటుండే ఒక విషయం. 'నాకు అన్నీ తెలుసు' అనే భావనను మనస్సులో పెంచుకుంటూ ఉండవద్దు. ఆ తదనంతరం ఏ ఒక్క విషయాన్నీ మీరు నేర్చుకోవడమనేది జరుగదు.
- పాత పద్ధతిలోనే చేస్తుండేవారికి ఒకేవిధమైన ఫలితాలు లభిస్తుంటాయి. వినూత్నంగా ఆలోచించకుండా, నూతన పద్ధతులతో ప్రయత్నించకుండా, విభిన్నమైన ఫలితాలు లభించవు. వినూత్నముగా చేసేందుకు సిద్ధంగా ఉండండి.
- ఆరోగ్యవంతమైన కాలక్షేపాలు, శారీరక వ్యాయామాలు, ధ్యానం వంటి మానసిక వికాస అభ్యాసాలు అత్యంతావశ్యకం. అవి మీ మనస్సును తేలిక పరుస్తుంటాయి. ఆ తదనంతరం అత్యంత నూతనోత్సాహంతో ఆలోచించి మీ పనులను హుషారుగా మీరు పనులను చేసేందుకు కుదురుతుంది. ●



# ప్రతిభను కార్యనిర్వహణగా మార్చేయండి!

ఒక్కొక్క కాలములో మనం పురోగమించేందుకైన ప్రతిభా పాటవాల యొక్క పట్టిక మారుతూనేవుంటుంది. ఇటువంటి కాలంలో విజయాన్ని అందుకునేందుకు మనకు ఎటువంటి ప్రతిభా పాటవాలు అత్యంతావశ్యకం?

- ఒక్కొక్క రోజు అన్ని విషయాలూ మారుతూనేవుంటాయి. మనం ఏమాత్రం ఎదురుచూడని పలువిధాలైన పురోగమనాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ, మనం వున్న రంగం, భవిష్యత్తులో ఏవిధంగా మారుతుందనే విషయాన్ని క్షుణ్ణముగా పరిశీలించడాన్ని తెలుసుకోవాలి.
- అన్నివిధాలైన మార్పులకు మనలను మనం సిద్ధపరుచుకునే స్థాయికి నేర్చుకుంటూనే వుండాలి. ఎటువంటి క్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కొని, పురోగమించగల బలాన్ని పొందాలి.
- ఈ ప్రపంచంలో అధికస్థాయిలో ఉచితంగా అందుతుండేవి ఆలోచనలు, సలహాలు మాత్రమే! మనం ఆసక్తితో వింటుండే వాటిని దాటుకుని, మనం ఇష్టపడని వ్యక్తులు కూడ వచ్చి సలహాలను క్రుమ్మరిస్తుంటారు. ఆ యా విషయాలను సహనంతో, చెవియొగ్గి వినాలి. కుండపోతలాగ అందుతుండే సలహాలలో ఏది మనకు తగినదని ఎంపిక చేసుకోవడంలో స్పష్టత ఉండాలి.
- ఆలోచన అనేది కేవలం ఆలోచనగానే ఉండిపోకూడదు. వాటిని కార్యరూపంలోకి మార్చాలి. విభిన్నమైన ఆలోచనలు ఎటువంటి సందిగ్ధత లేకుండా కార్యనిర్వహణ లోకి మార్చేయడం వల్లనే స్టీవ్‌జాబ్స్, బిల్‌గేట్స్, మార్క్ జూకర్‌బెర్గ్, ముఖేష్ అంబానీ వంటివారు ప్రపంచ ధనవంతుల పట్టికలో స్థానాన్ని పొందే స్థాయికి పురోగమించారు. దేనినైనా కార్యనిర్వహణ చేయడాన్ని తెలిసినవారి యొక్క కలలకు రెక్కలు మొలుస్తుంటాయి.
- అభిప్రాయ భేదాలతో వాగ్వివాదానికి సిద్ధమవుతుండేవారిని సమాధానపరచడం, మన ఆలోచనలను వ్యతిరేకిస్తుండేవారిని, సదరు ఆలోచనలను అంగీకరింపజేయడమనేది ఒకవిధమైన ప్రతిభ. చిరునవ్వులతో వాటన్నింటినీ సాధించడాన్ని అలవాటు చేసుకోవడమనేది మంచిది.
- కొన్ని కొన్ని పరిస్థితులలో ఎదుటివారు ఏవిధంగా ప్రవర్తిస్తారనే విషయాలను అంచనా వేస్తూ, వాటికి తగినవిధంగా కార్యనిర్వహణ చేయడాన్ని అలవాటు చేసుకోవాలి. ఈవిధంగా చేస్తున్నప్పుడు ఏ ఒక్కరూ మీపై నిందారోపణ చేయలేరు.
- విభిన్నంగా చేస్తూ సాధించాలని భావించినట్లయితే, 'అందరూ చేస్తున్నదే మనమూ చేస్తున్నాము'అనే మనోభావన నుంచి బయటపడాలి. దేనిని గురించి ఆలోచించాలనే విషయాలను మనకు నేర్పిస్తున్నారు. కానీ, ఏవిధంగా ఆలోచించాలనే విషయాన్ని గురించి పాఠశాలల్లో మనకు నేర్పించడం లేదు. ఒక్కొక్క రోజు వినూత్న మార్పులు జరుగుతుండే నేటి డిజిటల్ యుగానికి తగినవిధంగా మనం సిద్ధపడుతుండాలి.
- స్వీయచింతన, స్వతంత్ర మనోభావన కలిగిన మనుషులుగా రూపొందాలి. అదే అన్నివిధాలైన అడ్డంకులను అధిగమించే శక్తియుక్తులను మనకు అందిస్తుంటుంది. మనలను సమస్యల సుడిగుండాలలో చిక్కుకుపోవడాన్ని అడ్డుకుని, సమస్యలను పరిష్కరించే శక్తిమంతులుగా మనలను మార్చేస్తుంటుంది.

# విభిన్నతను చూపించే నైపుణ్యం!

కళాశాలలో, తన తరగతికి లెక్కల ఉపాధ్యాయుడు ఆలస్యంగా వచ్చాడు. తరగతిలోనున్న ఎవరో ఒక చిలిపిచేష్టల విద్యార్థి తన చేష్టలను చేశాడు. ఉపాధ్యాయుడు కూర్చునే కుర్చీ, బ్లాక్‌బోర్డు నుంచి దూరంగా నెట్టివేయబడి, తలక్రిందులుగా పెట్టబడింది.

ఆ విషయాన్ని ఉపాధ్యాయుడు గమనించాడు. 'ఈవిధంగా ఎవరు చేశారు?' అని అడిగితే, ఏ ఒక్కరూ జవాబు చెప్పరు. వెంటనే ఆ ఉపాధ్యాయుని మనస్సులో ఒక ఆలోచన. ఆ ఉపాధ్యాయుడు ప్రశాంతవదనంతో విద్యార్థినీవిద్యార్థులవైపు చూస్తూ, ''ఈరోజు మీకొక పరీక్షను పెట్టబోతున్నాను. ఒక పేపరులో ఐదు నిముషాలలోపు జవాబులను వ్రాసి నాకు ఇవ్వండి''అని చెప్పాడు. ''మూడు ప్రశ్నలు మాత్రమే... మొదటి ప్రశ్న : నా కుర్చీ ఎప్పటికంటే ఎంత దూరంలో ఉంది? సరైన జవాబుకు ఒక మార్కు. రెండవ ప్రశ్న : ఆ కుర్చీ సహజంగా లేకుండా ఏవిధమైన కోణంలో ఉంది?' సరైన జవాబుకు ఒక మార్కు. మూడవ ప్రశ్న : దీనిని ఈవిధంగా చేసిన విద్యార్థి లేక విద్యార్థిని పేరు ఏమిటి? సరైన జవాబుకు 98 మార్కులు. అందరూ వ్రాయండి. ఈనెల తరగతి పరీక్షగా దీనిని భావిస్తాను''అని చెప్పాడు సదరు ఉపాధ్యాయుడు.

ఆపైన చెప్పేందుకు ఏముంది?

కొంటె చేష్టలు చేసిన ఆ విద్యార్థిని ఈ పరీక్ష ద్వారా అందరూ పట్టించివేశారు.





# నైపుణ్యాన్ని పెంపొందించే నిర్ణయం!

ఒక ప్రొఫెసర్ ముందు సందిగ్ధతతో వచ్చి నిలబడ్డాడు ఒక విద్యార్థి. ''ఏమిటి?''అని అడిగిన ప్రొఫెసర్‌తో ''నాకు ఒకే సందర్భంగా ఉంది. కళాశాలలో జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఐదు సంస్థలు నన్ను ఉద్యోగానికి ఎంపిక చేశాయి. అందరూ మంచి జీతాన్ని ఇస్తామని చెబుతున్నారు. ఏం చేయాలో నాకు అర్థం కావడం లేదు''అని చెప్పాడు సదరు విద్యార్థి. ''నీకు ఏ సంస్థ అంటే ఇష్టం?''అనే ప్రశ్నకు, ''అన్నీ మంచి సంస్థలే!''అని జవాబిచ్చాడు.

''ఏ ఉద్యోగం నచ్చింది?''అనే ప్రశ్నకు, ''అన్నీ మంచి ఉద్యోగాలే!''అనే జవాబు. ప్రొఫెసర్ ఆ విద్యార్థిని ప్రశాంతంగా పిలుచుకెళ్ళి ఒక డ్రమ్ము దగ్గర నిలబెట్టాడు. అకస్మాత్తుగా భోరుమని ఏడ్వడం మొదలుపెట్టాడు. ''ఏమైంది సార్?!''అంటూ ఆ విద్యార్థి బెదిరిపోయాడు. ''నాకు బాగా దాహంగా ఉంది. మంచినీళ్ళు త్రాగుదామని వస్తే, ఈ డ్రమ్ము నిండుగా నీళ్ళు ఉన్నాయే? ఈ నీళ్ళు అన్నింటినీ నేనెలాగ త్రాగగలను?''అని చెబుతూ, ఆ ప్రొఫెసర్ మరలా బిగ్గరగా ఏడ్వసాగాడు. సందిగ్ధతతకు లోనైన ఆ విద్యార్థి, ''ఒక గ్లాసు మంచి నీళ్ళు త్రాగితే మీ దాహం తీరుతుంది కదా సార్? మీరు ఎందుకు



## పూర్తిగా అవగతం చేసుకోవాలి!

ఒక నిఘంటువును కొనుక్కుని నెలల తరబడి పేజీలను త్రిప్పుతూ చదివినంతమాత్రాన ఒక భాషను నేర్చుకునేందుకు కుదరదు. ఎన్నో గంటలపాటు పాటలను వినడం వలన మాత్రమే, ఒకరు గాయకునిగా మారేందుకు కుదరదు. దృశ్యశ్రవణ యంత్రం తెరపై నాట్యప్రదర్శనలను చూస్తూ ఒకరు నాట్యాన్ని నేర్చుకునేందుకు కుదరదు. ఈవిధంగా దేనినైనా నేర్చుకునేందుకు క్రమశిక్షణ, అంకితభావం మరియు శ్రద్ధాభక్తులతో కూడిన శిక్షణ అత్యంతావశ్యకం. అయితే, కేవలం శిక్షణ మాత్రమే సరిపోదు. ఒక అత్యుత్తమ గురువు యొక్క మార్గనిర్దేశం కావాలి. ఒకరు పొందుతోన్న శిక్షణ సరిగ్గా ఉన్నదా? లేదా? అనే విషయాన్ని ఆయన పరిశీలిస్తూ, సరైన పద్ధతివైపుకు మళ్ళిస్తుంటాడు. ఆ తదనంతరం నిరంతర కృషితో అందులో ప్రతిభను పొందవచ్చు.

ఒక యంత్రం ఏవిధంగా పని చేస్తుందనే విషయాన్ని తెలుసుకున్నవారు మాత్రమే, దానికి సంబంధించిన సమస్యను రిపేర్ చేసేందుకు కుదురుతుంది. అదేవిధంగా ఒక పరిశ్రమ, ఉద్యోగం, వ్యాపారం లేక కళారంగంలో తన మనస్సును పూర్తిగా ఐక్యం చేసి, నేర్చుకోవాలి.

డ్రమ్ములోనున్న నీళ్ళు అన్నింటినీ త్రాగాలి?''అని ప్రశ్నించాడు.

''ఈ విషయాన్ని నీకు అవగతం చేసేందుకే నేను ఏడ్చాను. ఐదు ఉద్యోగాలు దొరికినప్పటికీ, నువ్వు ఐదు ఉద్యోగాలలో చేరేందుకు కుదరదు. నీ ప్రతిభకు తగిన ఉద్యోగం ఏది? అనే విషయాన్ని పరిశీలించు. ఏ పని ద్వారా నీ యొక్క నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవచ్చనే విషయాన్ని పరిశీలించు. ఏది నీ భవిష్యత్తుకు సరైనదనే విషయాన్ని పరిశీలించు. అటువంటి ఉద్యోగాన్ని ఎంపిక చేసుకో. అన్నింటినీ ఆశించవద్దు''అంటూ ప్రొఫెసర్ వివరించగా, ఆ విద్యార్థికి విషయం అవగతమయ్యింది.

## అభ్యాసంతో లభించే నైపుణ్యం!

భారతదేశం అత్యుత్తమ హాకీ వీరుడు, మేజర్ దయాన్‌చంద్. భారతదేశానికి ఒలెంపిక్ పతకాలను గెలిచి, అందించిన వీరుడు. ఆయన్ని 'మ్యాజిక్ వీరుడు'అని పిలుస్తుండేవారు. ఆయన హాకీ మట్ట (స్టిక్) తో బంతి అంటుకుపోతుందా అని సందేహించే స్థాయికి, చక్కగా బంతిని కొడుతూ వెళ్ళి గోల్ వేస్తుండేవాడు. ఆయన హాకీ మట్టను గురించి పలువురు అంపైర్లు సందేహపడుతూ పరీక్షలు నిర్వహించడం జరుగుతుండేది. సదరు నైపుణ్యానికి వెనుకనున్న కారణం, దయాన్‌చంద్ నిరంతర అభ్యసనం.

క్రికెట్ క్రీడల దేవునిగా డాన్ బ్రాడ్‌మేన్ భావించబడుతున్నాడు. 12 యేళ్ళ ప్రాయంలో క్రికెట్ పోటీలో మొదటి సెంచరీని సాధించాడు. కారణము, ఎన్నో గంటలపాటు నిరంతరంగా చేసిన అభ్యసనము. తను విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు జరిగిన చివరి పోటీలో కూడ బ్రాడ్‌మేన్ సెంచరీని కొట్టాడు. కారణం, చక్కగా ఆడే ప్రతిభను పొందిన తరువాత కూడ ఆయన తన అభ్యసనాన్ని ఎట్టి పరిస్థితులలో వదిలేయలేదు.

ఒక వైద్యుని దగ్గర శస్త్రచికిత్స చేయించుకునేందుకు ముందు, వారి యొక్క అనుభవాన్నే కొలబద్దగా చూస్తుంటారు. వరుసగా శస్త్రచికిత్సలను చేయడాన్ని అలవాటు చేసుకున్న ఒక వైద్యుడు, క్లిష్టమైన ఒక శస్త్రచికిత్సను కూడ చక్కగా చేసి, రోగిని కాపాడటం జరుగుతుంటుంది.

ఒక పైలెట్ ఎన్నోగంటలపాటు విమానాన్ని నడిపి, తన నైపుణ్యాన్ని నిరూపించిన తదనంతరమే అతనికి ప్రయాణీకుల విమానాన్ని నడిపేందుకు లైసెన్స్ అందించబడుతుంటుంది. ఎందుకంటే, అంతమంది మనుషులను భద్రంగా, ఆకాశపయనంలో తీసుకెళ్ళే బాధ్యత సదరు వైమానికుని చేతులకు అప్పగించబడుతుంటుంది కదా!

నిరంతర ప్రయత్నమే ఒకరిని ప్రతిభావంతునిగా మార్చుతుంటుంది. అతను ఎంతటి ప్రతిభావంతునిగా ఉన్నప్పటికీ, నిరంతర అభ్యసనమే అతని నైపుణ్యాన్ని మెరుగుపరుస్తుంటుంది.



టాటా గ్రూప్‌కు చెందిన సంస్థలలో ఒకటి, టెల్కో. లారీలు వంటి భారీ వాహనాలను ఉత్పత్తి చేసి విక్రయించే ఆ సంస్థలో ఉన్నత పదవితో కార్యనిర్వహణ చేశాడు సుమంత్ మూల్గావోకర్. ఒక్కొక్కరోజు భోజన విరామ సమయంలో ఉన్నత అధికారులందరూ ఒకచోట కూర్చుని భోజనం చేస్తుంటారు. సుమంత్ చాలా రోజులపాటు భోజన విరామసమయంలో కారులో హడావుడిగా ఎక్కడికో బయలుదేరి వెళ్తున్నాడు. రెండు గంటల తదనంతరం తిరిగి కార్యాలయానికి చేరుకుంటున్నాడు. ''బయట భోజనం చేశాను''అని చెబుతుంటాడు.

మిగతా అధికారులకు సందేహం. ''సంస్థ యొక్క డీలర్లు, కాంట్రాక్టర్లు అంటూ పలువురితో సుమంత్‌కు రహస్య డీలింగ్ ఉంది. అతడిని ఐదు నక్షత్రాల హోటల్‌కు పిలుచుకుని వెళ్ళి, అతను ఇష్టపడే ఆహార పదార్థాలను తినిపించి, పలువురు తమ యొక్క పనులను సాధించుకుంటుంటారు''అంటూ సదరు అధికారుల మధ్య ఓ వదంతి ఉన్నది. పలువురు అధికారులు ఆయనను సందేహించారు. ఒకరోజు ఆయనను ప్రత్యక్షంగా పట్టుకోవాలని నిర్ణయించుకుని, కొంతమంది అధికారులు రహస్యంగా ఆయన కారును వెంబడించారు.

వాళ్ళందరికీ అమితాశ్చర్యం...సుమంత్ మూల్గావోకర్ కారు ఏ ఒక్క నక్షత్ర హోటల్‌కు వెళ్ళలేదు. దానికి బదులుగా, రహదారి ప్రక్కనున్న ఒక సాధారణ భోజనశాల ముందు ఆగింది. లారీ డ్రైవర్లు తమ లారీలను నిలిపి భోజనాలను చేస్తుండే భోజనశాలలో లారీడ్రైవర్ల ప్రక్కనే కూర్చుని భోజనం చేస్తూ వారితో మాట్లాడసాగాడు. టాటా గ్రూప్ తయారు చేసిన లారీలను నడుపుతోన్న డ్రైవర్ల ప్రత్యక్ష అనుభవాలను ఈవిధంగా కలుసుకుని చెవియొగ్గి వింటూ, వారు చెబుతుండే సమస్యలను తెలుసుకునేందుకే సుమంత్ ఈవిధంగా వస్తున్నాడనే విషయం మిగతా అధికారులకు అర్థమయ్యింది. డ్రైవర్లతోపాటు వారిలో ఒకరుగా అక్కడ కూర్చుని తింటున్నప్పుడు, సదరు డ్రైవర్లు ఎటువంటి దాపరికాలు లేకుండా మాట్లాడుతుంటారు. ఆ యా విషయాలను శ్రద్ధగా వింటూ ఆయన తమ ఉత్పత్తులను మరింతగా మెరుగుపరిచేందుకు కుదిరింది.

ఒక వస్తువు యొక్క నాణ్యత చక్కగా ఉండేందుకు, దానిని ఉపయోగించే వాడకందారుల అభిప్రాయాలు అత్యంతావశ్యకం. ఆ విషయాలను తనే నేరుగా వెళ్ళి తెలుసుకున్న సుమంత్ మూల్గావోకర్, తగిన మార్పులను చేయించి, సంస్థ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. ఆ తదనంతర కాలములో సుమంత్ మూల్గావోకర్ టాటా మోటార్స్ సంస్థ యొక్క అధ్యక్షత బాధ్యతను స్వీకరించే స్థాయికి ఎదిగి, తదనంతరకాలంలో పదవీ విరమణ చేయడం జరిగింది. అప్పటి వరకు నిరంతర కృషి చేశాడు సుమంత్ మూల్గావోకర్.

# నూతన నైపుణ్యాలను పొందడం ఎలాగ?



టాటా సంస్థ ఉత్పత్తి చేసిన కారులలో ఒకటి టాటా సుమో. జపాన్ దేశపు ప్రముఖ సుమో వీరులలాగ బలమైన వాహనం అనే విషయాన్ని అవగతం చేసేందుకు ఆ విధమైన పేరును పెట్టినట్లుగా చాలామంది భావిస్తుంటారు. అది తప్పు! సుమంత్ మూల్గావోకర్ (Sumant Moolgaokar) అనే ప్రతిభావంతుడైన కార్యనిర్వాహకుని గౌరవించేవిధంగా ఆయన పేరులోని మొదటి రెండు అక్షరాలతో పెట్టబడిన పేరే సుమో.

ఒక ఉద్యోగం, పరిశ్రమ లేక వ్యాపారంలో విజయవంతంగా కార్యనిర్వహణ చేస్తూ పురోగమించేందుకు వినూత్న నైపుణ్యాలు ఎప్పుడూ అవసరమవుతుంటాయి. సుమంత్ మూల్గావోకర్ లాగ ప్రధానమైన ప్రతిభలను మీరు పొందేందుకు ఏమి చేయాలి?

➢ ఉద్యోగం లేక పరిశ్రమ, వ్యాపారంలో మీ యొక్క లక్ష్యం గురించి పథక రచన చేయండి. దానిని ఎప్పుడు సాధించబోతున్నామనే విషయాన్ని తీర్మానించుకోండి. అప్పుడే అందుకోసం ఏయే నైపుణ్యాలను పొందాలనే విషయం అర్థమవుతుంటుంది. ఆ నైపుణ్యాలను పొందేందుకు తగిన మార్గాలను వెదకండి. ఉదాహరణకు సాధారణ క్లర్క్ ఉద్యోగంలో ఉంటుండే ఒకతను, తమ కార్యాలయంలో పర్యవేక్షకుని (సూపర్‌వైజర్) స్థాయికి ఐదు సంవత్సరాలలో ఎదగాలని ఆశించినట్లయితే, అతను ఆ సంస్థ యొక్క పద్ధతులన్నింటినీ అవగతం చేసుకుని, నిర్వహించగలిగిన నైపుణ్యాన్ని పొందాలి. ఒక చిన్న కొట్టును పెట్టుకున్న ఒకతను, తదనంతర పది సంవత్సరాలలో మూడు శాఖలను ప్రారంభించాలని ఆశించినట్లయితే, తన కొట్టుకు సంబంధించి మంచి పేరును పొంది, వాడకందారుల సంఖ్యను పెరిగేవిధంగా చేసి, అందుకు తగిన పనులను చేయాల్సివుంటుంది.

➢ సరైన మార్గనిర్దేశకుడిని పొందండి. ఒకరు అన్ని విషయాలను తనంతటకు తానే నేర్చుకునేందుకు కుదరదు. ఆ రంగంలో అనుభవం ఉన్న ఒక మార్గనిర్దేశకుడు దొరికినప్పుడు, ఒకరు అన్ని విషయాలను వేగాతివేగంగా నేర్చుకునేందుకు కుదురుతుంటుంది. నిర్ణయం తీసుకోలేని క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు, సదరు మార్గనిర్దేశకుని సలహాలను స్వీకరించవచ్చు. తప్పులు చేయకుండా ఆయన అడ్డుకుని కాపాడటం జరుగుతుంటుంది.

➢ చదువు మాత్రమే ఒకరికి నైపుణ్యతను నేర్పించడం లేదని చెప్పినప్పటికీ, చదువు స్థాయి అనేది ప్రాథమిక అవసరాలలో ఒకటిగా ఉంటోంది. దేనిని చేయాలనుకున్నప్పటికీ, దానికి సంబంధించిన చదువును చదవండి. చదువును దాటుకుని వేరే శిక్షణలను పొందండి. అంతర్జాల శిక్షణ తరగతులు మొదలైన పిదప ఎన్నో ద్వారాలు తెరువబడుతున్నాయి. ఉదాహరణకు అక్కౌంటింగ్ రంగానికి చెందిన కృత్రిమ మేధ నైపుణ్యమును (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) వృద్ధి చేసుకోవాలని ఆశించే ఒకతను, ఆ రంగంలో అత్యుత్తమ నిపుణుడు అమెరికాలో ఉన్నప్పటికీ, అంతర్జాల వేదికలో సదరు





నిపుణుని ద్వారా శిక్షణను పొందవచ్చు. ఇంకా పుస్తకాలు, యూట్యూబ్ వీడియోలు అంటూ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు అనేకమైన అవకాశాలు ఉన్నాయి. ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఈ అవకాశాలను ఉపయోగించుకున్నట్లయితే, తగిన స్థాయికి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని, లక్ష్యసాధన చేసేందుకు కుదురుతుంటుంది.

➢ ఇవాళ ఒక్కొక్క పారిశ్రామిక రంగానికి విడివిడిగా సంస్థలు రూపొందాయి. ఒక ప్రాంతంలో ఒకే రంగంలో పరిశ్రమ లేక వ్యాపారం చేస్తుండేవారు తమను ఒకరికొకరు పోటీదారులుగా భావించినకాలం మారిపోయింది. అందరూ ఒక సంఘంలాగ కలగలసిపోయి తమ యొక్క అనుభవాలను పంచుకునే పద్ధతి మొదలయ్యింది. అటువంటి సంఘాలతో కలసిపోయి సీనియర్ నిర్వాహకుల అనుభవాలను అడిగి తెలుసుకుని, తగిన పాఠాలను నేర్చుకోవచ్చు. ఈవిధంగా జాతీయస్థాయిలో, అంతర్జాతీయస్థాయిలో ఉంటుండే సంఘాలతో కలసిపోయి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

➢ ఒక పని లేక పరిశ్రమను తన లక్ష్యంగా పెట్టుకున్న ఒకతను, దానిని అత్యుత్తమంగా చేస్తుండే ఒకరి దగ్గరకు వెళ్ళి శిక్షణను పొందవచ్చు. ఆ సంస్థలో శిక్షణ పొందే వ్యక్తిగా లేక ఉద్యోగిగా చేరి, సదరు నిపుణుడు ఏమి చేస్తున్నాడు, ఎలాగ చేస్తున్నాడు అనే విషయాలను ప్రత్యక్షంగా చూస్తూ నేర్చుకోవచ్చు.

➢ ఒక నైపుణ్యాన్ని నేర్చుకునేందుకు ఓర్పు అత్యంతావశ్యకం. అందుకోసం తగినంత సమయాన్ని కేటాయించి నేర్చుకోవడం తప్పనిసరి. రోజూ దానిని ఉపయోగించి పరీక్షిస్తుండాలి. ఉదాహరణకు ఒక కొత్త భాషను నేర్చుకునే వ్యక్తి, రోజూ కొన్ని నిముషాలపాటైనా ఆ భాషను మాట్లాడేందుకు ప్రయత్నించాలి. కొత్త కంప్యూటర్ ప్రోగ్రామో, ఏ.ఐ సాంకేతికతను నేర్చుకుంటుండే ఒకరు, వాటిని రోజూ చేసి చూస్తుండాలి. ఫలితంగా మంచి ఫలితం ఉంటుంటుంది.

➢ ఒక కొత్త నైపుణ్యానికి అలవాటైనప్పుడు, ఆ విషయమై మనం ఏవిధంగా చేస్తున్నామనేదానిని గురించి ఎదుటివారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం అత్యంతావశ్యకం. ఆరోగ్యవంతమైన విమర్శలను శ్రద్ధగా విని దాని ప్రకారం సరిదిద్దుకుని, మన యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి. ●



# పురోభివృద్ధికి దారి చూపించే ప్రత్యేక నైపుణ్యాలు!

ఒక గ్రామానికి రోడ్డు వేసే పని మొదలయ్యింది. అందుకోసం చాలామంది రాళ్ళను పగులగొడుతూ చిన్న చిన్న జల్లిలాగ పేర్చుకుంటూ పని చేయసాగారు. ఆ దారిలో వెళ్తోన్న ఒకతను అక్కడ జరుగుతోన్న పనులను చూసి విషయమేమిటని తెలుసుకునేందుకు ఆవైపుకు వెళ్ళి ప్రశ్నించాడు.

మొదట కనిపించిన వ్యక్తితో, ''ఏం చేస్తున్నావు?''అని అడిగాడు. అతను కోపావేశంతో ''చూస్తుంటే తెలియడం లేదా? అంతా నా తల రాత. వేరే ఏ ఒక్క పని దొరక్కపోవడంతో ఈ పనిలో చేరి, కూర్చుని రాళ్ళను పగులగొడుతున్నాను''అని బదులిచ్చాడు. రెండవ వ్యక్తి కూడ అదే ప్రశ్నను అడగ్గా, ''నా కుటుంబ సభ్యుల ఆకలిని తీర్చేందుకే ఈ రాళ్ళను పగులగొడుతున్నాను. దీనికంటే వేరే అవకాశం నాకు దొరకలేదు''అని చెప్పాడు.

అక్కడ కూర్చుని పని చేస్తోన్న వ్యక్తిని అడిగినప్పుడు, ''మా గ్రామ ప్రజలందరూ ప్రశాంతంగా రోజూ వెళ్ళి వచ్చేందుకు మంచి రోడ్డును వేస్తున్నాం. మా ఊరు ప్రజలకు మేము చేస్తోన్న ఒక మంచి పని ఇది. అందుకోసమే నాణ్యమైన జల్లిని, ఎంతగా కష్టమనిపించినప్పటికీ తయారుచేస్తున్నాము''అని చెప్పాడు.

ఈ జవాబులు మనకు ఒక పాఠాన్ని అందిస్తున్నాయి. చేసేది ఒకే పని! అయితే, దానిని ఒక్కొక్కరూ చూసే దృక్కోణం మారుతుంటుంది. ఒకతను, వేరే దారి లేక అన్యమనస్కంతో పని చేస్తుంటాడు. ఇంకొకతను, తన కుటుంబం యొక్క ఆకలిని తీర్చేందుకు, దానినొక బాధ్యతగా చేస్తుంటాడు. మూడవ వ్యక్తే, ఆ పనిలో ఉన్నతమైన లక్ష్యం ఏమిటనే విషయాన్ని అవగతం చేసుకుని అంకితభావంతో, తన నైపుణ్యాన్ని ఉపయోగించి, ఆ పనిని చక్కగా చేస్తుంటాడు. ఈవిధముగా ఒక పనికి సంబంధించి, వేర్వేరు దృక్పథాలు ఉంటుంటాయి.

చదువుకుంటుండే విద్యార్థినీ విద్యార్థులకు కూడ ఈవిధమైన దృక్కోణం ఉండాలి. ఉద్యోగం, పరిశ్రమ లేక వ్యాపారం చేస్తుండే ఒకరికి ఈవిధమైన దృక్కోణం అత్యంతావశ్యకం. మనం చేసే పని, మనుషులకు ఎటువంటి ఫలితాలను అందిస్తుందనే విషయాన్ని గురించి ఆలోచించాలి. ఒక సాధారణ కిరాణాకొట్టు యజమాని డబ్బులను మాత్రం తీసుకుని వస్తువులను అందించడం లేదు. తమవాడకందారుని కుటుంబం నాణ్యమైన వస్తువులను కొనుక్కుని, వంటలను వండుకుని, తిని ఆరోగ్యవంతముగా జీవించాలని ఆయన మనఃస్ఫూర్తిగా కోరుకుంటుంటాడు.

ఈవిధంగానే 'మనం ఎందుకోసం దీనిని చేస్తున్నాం'అనే ఉన్నతమైన లక్ష్యాన్ని అవగతం చేసుకుని ఒక్కొక్కరూ కార్యనిర్వహణ చేస్తుండాలి. అందుకోసం మనం కొన్ని ప్రత్యేకమైన నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవాలి. ఆవిధంగా మనలను అత్యుత్తమ వ్యక్తిగా మార్చుతుండే కొన్ని ప్రత్యేకమైన నైపుణ్యాలు :

- నీతిధర్మాలను అవగతం చేసుకుని కార్యనిర్వహణ చేస్తుండే విధానం కూడ ఒక ప్రాథమిక నైపుణ్యమే! చెప్పేది ఒకటి, చేసేది వేరొకటిగా ఉండకూడదు. వ్యక్తిగత జీవితంలో, చేసే పనిలో ఈవిధమైన పద్ధతిని పాటిస్తుండాలి. ఎటువంటి పరిస్థితులలోనైనా ఈ స్థితి మారకూడదు. ఇటువంటి ఋజువర్తనతో కూడిన పద్ధతిని పాటించడమనేది ఒక సవాలుగా ఉండవచ్చు. కానీ, ఈవిధంగా ఉంటుండే వ్యక్తిని అందరూ నమ్ముతుంటారు. గౌరవమర్యాదలతో చూస్తుంటారు.
- పరిస్థితులకు తగినవిధంగా మనలను మనం మార్చుకోగల లక్షణం ఉండాలి. చేస్తుండే పని విధానం మారవచ్చు; ఒకరు, తను చేసే పరిశ్రమను నేటి అవసరాలకు తగినవిధముగా మార్పులు చేయవలసివుండొచ్చు. ఎందుకంటే, ఈ ప్రపంచంలో మార్పులు వేగాతి

వేగంగా జరుగుతుంటాయి. 'నేను మారను, అందరూ నాకు తగినవిధంగా మారవలసి వుంటుంది'అని మంకుపట్టు పడుతుండేవారిని ఈ ప్రపంచం ఒక ప్రక్కకు నెట్టివేస్తుం టుంది. నూతన మార్పులు, నూతన సవాళ్ళను ఎదుర్కొని, అందరి ఎదురుచూపులను పూర్తిచేయగలిగినవారినే అందరూ ఇష్టపడుతుంటారు.

- అందరితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడమనేది మనకు, మనం పని చేస్తోన్న సంస్థకు గౌరవాన్ని అందిస్తుంటుంది. సాధారణ ఉద్యోగుల నుంచి ఉన్నత అధికారుల వరకు అందరితో ఒకేవిధంగా ప్రవర్తిస్తుండే విధానం, మనకు అందరి దగ్గర గౌరవమర్యా దలను సంపాయించిపెడుతుంటుంది. ఎదుటివారి భావోద్వేగాలను అవగతం చేసు కుని, వారితో కలగలసిపోతుండేవారు, వారి యొక్క హృదయాలలో స్థానాన్ని సంపా యించుకుంటుంటారు. వారి యొక్క మాటలను అందరూ చెవియొగ్గి వింటూ, వారి సూచనలను పాటించడం జరుగుతుంటుంది.

- స్పష్టమైన సమాచార పరివర్తన ప్రతిభ ఉండాలి. మనం చెప్పదలుచుకున్న విషయాన్ని చాలా స్పష్టంగా, తక్కువ మాటలతో, తక్కువ సమయంలో వివరించగల నైపుణ్యం నేటి సాంకేతిక యుగంలో అత్యంతావశ్యకం. దానిని భావోద్వేగపరంగా వ్యక్తీక రించాలి. ఎందుకంటే, పలువురు సంభాషణకు ఓర్పులేనంతగా బిజీగా ఉంటున్నారు. సరైన భావోద్వేగంతో స్పష్టంగా వివరించే సంభాషణే వారిని ఆకర్షిస్తుంటుంది. కళ్ళవైపు చూస్తూ ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతుండటం, మనం చెప్పే విషయానికి అదనపు గౌరవాన్ని ఏర్పరుస్తుంటుంది.

- కుటుంబం, స్నేహితులు, చుట్టుప్రక్కలనున్నవారు, కార్యాలయంలో సహోద్యో గులు అంటూ అందరితో సత్సంబంధాలను ఏర్పరుచుకోవడమనేది అత్యుత్తమమైన నైపుణ్యమే. ఒక్కొక్కరి యొక్క బలము, బలహీనత మరియు ఇష్టాయిష్టాలను తెలుసు కుని వారితో స్నేహపూర్వకంగా ఉంటున్నప్పుడు, ఆ యా బంధాలను మరింత ఉత్తమంగా మార్చుకునేందుకు కుదురుతుంటుంది.

- పని చేసేచోట అవసరానికి తగినవిధముగా మన పనికి సంబంధించిన పథక రచన నైపుణ్యం కావాలి. దేనికి ప్రథమ స్థానాన్ని కల్పించాలి, దేనిని ఏ సమయానికి ముగించాలి, ఏ యే విషయాలను ఎవరెవరికి విభజించి అందివ్వాలనే విషయాన్ని గ్రహించి కార్యనిర్వహణ చేస్తుండేవారు, తమ యొక్క పనిని నైపుణ్యముతో ముగిం చడం జరుగుతుంటుంది. సరైన సమయానికి రావడం, దేనినీ వాయిదా వేయకుండా చేయడం, అందరితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం అనేవి, సదరు వ్యక్తి యొక్క వ్యక్తిగత అభివృద్ధిని రూఢీ పరిచినట్లవుతుంటుంది.

- తన యొక్క బలం, బలహీనతలను అర్థం చేసుకుని, అందుకు తగినవిధంగా తన కార్యనిర్వహణను తీర్మానించుకుంటుండే ఒక వ్యక్తి; ఆత్మవిశ్వాసంతో, స్పష్టంగా పనులను ముగించడం జరుగుతుంటుంది; సమస్యలను ధైర్యముగా ఎదుర్కొంటుం టాడు; ఎటువంటి పరిస్థితులలోనైనా తను సరైన నిర్ణయాలనే తీసుకోవడం జరుగు తుంటుంది; సమస్యలను సరిగ్గా అర్థం చేసుకుని, వాటికి తగిన పరిష్కారాలను అమలు చేస్తుంటాడు. ఈ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గడమనేది జరుగదు.

- ఆత్మవిశ్వాసం, ధైర్యం, నిజాయితీ, వినూత్నమైన తీర్మానాలను తీసుకునే వైఖరి మొదలైన నైపుణ్యాలను కలిగిన వ్యక్తి సాధారణమైన ఉద్యోగంలో ఉన్నప్పటికీ, నాయ కత్వ లక్షణాలతో ఉంటుంటాడు. ఎదుటివారిని ప్రోత్సహిస్తూ పనులను చేయించడ మనే విషయం అతనికి చాలా సులభమైనది. అతను చేసే పనులలో పరిపూర్ణత ఉంటుం టుంది. అతను ఆదర్శవ్యక్తిగా భావించబడుతుంటాడు. ●


RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి



# తేటతెలుపు

| భావనలు |

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 9 సంచిక - 5

ఆగస్ట్, 2026

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,

నెం: 188, క్రింది అంతస్తు,

14 వ క్రాస్ వీధి జంక్షన్, డిఫెన్స్ కాలనీ,

ఈక్కాడుత్తాంగల్, చెన్నై - 600 032.

చరవాణి : 99529 20801

email : contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by

**K.R. NAGARAJAN**

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137



# మనలో అన్వేషించుదాం!

రవాణా సౌకర్యాలు ఏమంతగాలేని ఆ కాలములో, ఒక రాజబాటలో కొంతమంది ఎద్దులబండిపై కూర్చుని, కొంతమంది నడుచుకుంటూ ఒక గుంపు వెళ్ళసాగింది. పలు గ్రామాలనుంచి వచ్చిన వాళ్ళందరూ కలగలసిపోయి పయనించసాగారు. భద్రత విషయమై, వంటలు చేసుకుని తినేందుకు, ఈవిధంగా కలగలసిపోయి వెళ్ళడమనేది సహజం.

చివరకు ఒక నగరాన్ని చేరుకున్నప్పుడు, ఆ గుంపులోనున్న పలువురు అక్కడే ఉండిపోయారు. వారిలో ఇద్దరు మాత్రమే తమ యొక్క పయనాన్ని కొనసాగించి, సముద్రతీరానున్న ఒక నగరానికి చేరుకోవాలి. ఇద్దరికీ ఏమాత్రం పరిచయం లేదు. అయితే, వారు చేరుకోవలసిన ప్రదేశం ఒకటే. కాబట్టి ఇద్దరూ కలసి పయనించేందుకు నిర్ణయించుకున్నారు. ఇద్దరూ 'నేనొక వ్యాపారిని' అంటూ ఒకరినొకరు పరిచయం చేసుకుని కలగలసిపోయారు.

ఏడురోజుల తరువాత, వాళ్ళిద్దరూ విడివిడిగా పయనించాల్సిన ఒక సందర్భం ఎదురయ్యింది. అప్పుడు మొదటి ప్రయాణీకుడు, ''మిత్రమా, నేను బయలుదేరేముందు మీకొక విషయం చెప్పాలి. నేను వ్యాపారిని కాదు, నిజానికి నేనొక దొంగను. అయితే, మీరు నాకంటే పెద్ద దొంగ అని అనుకుంటున్నాను. ఎందుకో మీ ప్రవర్తనను చూస్తే నాకు అలాగే అనిపిస్తోంది'' అని అన్నాడు.

రెండవ ప్రయాణీకుడు నవ్వుతూ, ''ఎలాగ?!'' అని అడిగాడు.

''మీరు వ్యాపారి కాబట్టి ఖరీదైన వస్తువులను, డబ్బులను తీసుకుని వస్తున్నారని భావించాను. మీరు నిద్రపోతున్నప్పుడు, స్నానం చేసేందుకు వెళ్ళినప్పుడు, దొంగిలించుదామనే నమ్మకంతో మీ సంచులను వెదికాను. కానీ, ఆ సంచులలో ఏమీ లేవు. అయితే చూస్తుంటే మీరొక ధనవంతునిలాగానే కనిపిస్తున్నారు. మీ దగ్గర ఏమీ లేదా? లేకపోతే మీరు కూడ నాలాగ దొంగతనం చేసేందుకు ఓడరేవుకు వెళ్తున్నారా?''

ఆ రెండవ ప్రయాణీకుడు మరింత బిగ్గరగా నవ్వుతూ, ''నేను డబ్బులను తీసుకొచ్చాను. నా సంచిలో డబ్బులు, ఎంతో విలువైన వజ్రాలు, కొన్ని బంగారు నాణేలు ఉన్నాయి'' అని చెప్పాడు.

''అయితే నేను ఎంతగా ప్రయత్నించినప్పటికీ, నేను ఏ మాత్రం వాటిని కనిపెట్టలేకపోయానే?!''

''నేను బయటకు వెళ్తున్నప్పుడు, వాటిని రహస్యంగా నీ సంచిలోనే పెట్టి వెళ్తుంటాను. నువ్వు, నీ సంచిలో నా నగలను గురించి వెదకవనే విషయం నాకు స్పష్టంగా తెలుసు. అది నా అనుభవం నాకు నేర్పిన పాఠం'' అని బదులిచ్చాడు రెండవ ప్రయాణీకుడు.

ఒక్కొక్కరికీ ప్రత్యేకమైన ప్రతిభాపాటవాలు ఉంటుంటాయి. కానీ, పలువురు తమలోనున్న ప్రతిభను వెదికి చూడటం లేదు. దానికి బదులుగా ఎదుటివారి ప్రతిభాపాటవాలను చూస్తూ, తాము ఆవిధంగా చేయలేకపోతున్నామనుకుంటూ, వారియొక్క జీవితాలను చూస్తూ, తమ సంతోషానందాలను కోల్పోతున్నారు. ఎవరైతే ఇతరులను గమనించడాన్ని వదిలేసి, తనలోనున్న ప్రత్యేకతను గుర్తిస్తుంటారో, ఆ క్షణము నుంచి తను సంతోషానందాలతో జీవించడం జరుగుతుంటుంది. తాము అనుకున్న లక్ష్యాలను సాధిస్తుంటారు.

ఉపయోగించని కత్తి, తుప్పుపట్టిపోయినట్లుగా, ఉపయోగించని ప్రతిభాపాటవాలు తమ సామర్థ్యాన్ని కోల్పోతుంటాయి. మీరు ఏ స్థాయిని చేరుకోవాలనుకుంటున్నారనే విషయాన్ని మీ యొక్క ప్రతిభాపాటవాలు, వాటిని ఉపయోగించుకుంటూ మీరు తీసుకునే నిర్ణయాలే తీర్మానిస్తుంటాయి. మీరు ఏ స్థాయికి చేరాలని భావిస్తుంటారో, ఆ స్థాయికి చేరుకోవడం జరుగుతుంటుంది. మనసారా కోరుకున్నది ఖచ్చితంగా లభిస్తుంటుంది.

కాబట్టి సాధించాలనుకునే విషయంపైనే మీ యొక్క దృష్టిని కేంద్రీకరించండి. మనము దేనినైతే మనఃస్ఫూర్తిగా వరుసగా చేస్తుంటామో, ఆవిధముగానే మారిపోతుంటాము. కాబట్టి మీరు కోరుకుంటుండే పనులను చక్కగా చేయండి. ఆ యా పనులను మీ యొక్క ప్రతిభాపాటవాలతో ముగించండి. ●


RAMYYAM®


SAREES • KURTIS

From the House of

RAMRAJ©




RAMRAJ
SHIRTINGS & SUITINGS
Luxury in
Every Thread.
Elegance in
Every Fold.



LINEN PARK®
SHIRTS | TROUSERS | FABRICS
by RAMRAJ
PREMIUM
LINEN
CRAFTED FOR THE MODERN VOYAGE


mrithu®
super soft towels
by RAMRAJ
SOFTNESS
that hugs you back

RAMRAJ కాటన్ భారతీయ సంస్కృతి

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**

## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు



(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు



(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**



# నిర్ణయం తీసుకునే నైపుణ్యాన్ని పెంపొందించుకోండి!

ఓ యువకుడు ఒక సాధువు దగ్గరకు వెళ్ళాడు. ''సొంతగా పరిశ్రమను ప్రారంభించాను. ఎంతగా కష్టించినప్పటికీ నేను అభివృద్ధిని పొందలేకపోతున్నాను'' అంటూ గొణిగాడు. అతనితో సాధువు కాసేపు మాట్లాడాడు. అతను సరైన నిర్ణయాలను తీసుకోలేని సందిగ్ధతతో ఉన్నాడనే విషయాన్ని అవగతం చేసుకున్నాడు. అందువలన అతనికి తగినవిధంగా హితబోధ చేశాడు.

''ఉద్యోగం, వ్యాపారం అంటూ దేనిలోనైనా ఒకరు అభివృద్ధిని పొందాలనుకుంటే, అతను ప్రప్రథమంగా తనలోతాను అభివృద్ధిని పొందాలి. ముందుగా నిన్ను నీవు అర్థం చేసుకో. ఒక వారంరోజుల పాటు నువ్వు ఏమేమి చేస్తున్నావనే విషయాన్ని వ్రాసి పెట్టుకో. ఏవేవి మంచి అలవాట్లు, ఏవేవి చెడు అలవాట్లు అనే విషయాలను విభజించి వ్రాసి పెట్టు!''అని చెప్పి సాగనంపాడు.

అదేవిధంగా అతను ఒక వారంపాటు చేసి ఆ సాధువు దగ్గరకు వచ్చాడు. మంచి, చెడు అంటూ తను విభజించి వ్రాసిన పట్టికను ఆ సాధువుకు అందించాడు. సాధువు దానిని తీసుకుని, ''నీ చుట్టూ వున్నవారి పనులను ఒకవారంపాటు ఇదేవిధంగా గమనించి పట్టిక వేసి రాగలవు''అని చెప్పి పంపించాడు. అతను అత్యంత శ్రద్ధాభక్తులతో దానిని కూడ చేశాడు.

సాధువు ఆ రెండు పట్టికలను పోల్చి చూశాడు. ఆ యువకుడు ఏయే విషయాలను ఇతరులు చెడు అలవాట్లుగా వ్రాసి పెట్టడం జరిగిందో, అవన్నీ తనకు సంబంధించిన మంచి అలవాట్లుగా వ్రాసి పెట్టాడు. ఈ విభిన్నతను ఆ యువకునికి చూపించిన సాధువు, ''నీ యొక్క తప్పులను నువ్వు సరిచేసుకున్నప్పుడే అభివృద్ధి లభిస్తుంది'' అంటూ అవగతం చేశాడు.

మంచి నిర్ణయాలను తీసుకునే విషయంలో పలువురు కొన్ని కొన్ని తప్పులను చేస్తున్నారు. ఒక ప్రత్యేకించిన ముగింపు సరైనది అంటూ మనం భావించినప్పుడు మాత్రమే, అది సరైన నిర్ణయంగా ఉండదు. జీవితంలో నిర్ణయాలను తీసుకుంటున్నప్పుడు పలువురు ఎందుకు తప్పులు చేస్తున్నారనే విషయాన్ని అర్థం చేసుకుంటే, సరైన నిర్ణయాలను తీసుకునే నైపుణ్యాన్ని మనం పొందగలమనేది నిజం. ఇంతకీ అవి ఏమేమి తప్పులు?

- **తప్పుగా నిర్ధారించడం :** పలువురు, తాము నమ్ముతుండే ఒక విషయాన్ని సరైనదా, తప్పుడుదా అంటూ పరిశోధించి చూడటం లేదు. తాము నమ్మడం వలననే అదే సరైనదనే దృఢచిత్తంతో నిర్ణయాన్ని తీసుకుంటుంటారు. తమ యొక్క నమ్మకానికి ఆదరణగా ఉంటుండే విషయాలను మాత్రమే నిజం అని నమ్ముతుంటారు. వ్యతి

రేకమైన విషయాలను అబద్ధమని నిరాకరిస్తుంటారు. ఉదాహరణకు, టీకా వేయడం ఒక చిన్నారిని పలు రోగాల నుంచి కాపాడుతుంటుం దని వైద్యులు చెప్పే విషయం. అదేసమయంలో టీకా వేయడానికి వ్యతిరేకంగా కొంతమంది ప్రచారం చేస్తున్నారు. టీకా వేయడం వలన రోగాల బారినపడటం జరుగుతుందని వారి వాదన. ఈ విషయాన్ని నమ్ముతుండే ఒకతను అంతర్జాల వేదికలలో వెదికి, తనకు ఆదరణగా ఉంటుండే అభిప్రాయాలను మాత్రమే చదివి నిర్ణయాన్ని తీసుకోవడం జరుగుతుంది. టీకాలయొక్క నమ్మకత్వం, వాటి వెనుకనున్న వైజ్ఞా నిక నిజాలు, వాటి యొక్క భద్రతకు సంబంధించిన ఆధారాలన్నింటినీ నిరాకరిస్తుంటాడు. ఎప్పుడూ నిజం ఏమిటనే విషయాన్ని వెదకాలి. మనం నమ్ముతుండే విషయమే నిజమని వాదించరాదు.


- **పెట్టుబడిని తలుచుకుని నమ్మడం :** ఒకతను ఎక్కువ డబ్బులను, సమయాన్ని పెట్టుబడిగా పెట్టి ఏదో ఒక దానిని మొదలు పెట్టివుంటాడు. అతను ఆవిధముగా పెట్టుబడి పెట్టడం వల్లనే అది విజయవంతమవుతుందని నమ్మడం రెండవ తప్పు. ఎక్కువమంది భక్తులు వచ్చి, పూజలు చేస్తుండే గుడి వున్న ఒక ప్రాంతంలో ఒకతను భోజనశాలను ప్రారంభించాడు. గుడిలోనుంచి బయటకు వస్తుండే దారిలో తనదే మొదటి భోజనశాలగా ఉండాలని తీర్మానించుకుని అతను ఒక చోటును ఎంపిక చేసుకున్నాడు. మిగతా భోజనశాలలన్నీ ఆలయానికి దూరంగా ఉన్నప్పటికీ, ఆ యా భోజనశాలల్లో జనం నిండిపోవడం జరుగుతోంది. తన భోజనశాలకు అంతకంటే ఎక్కువ సంఖ్యలో జనం వస్తారని అతను విశ్వసించాడు. కానీ, మిగతా భోజన శాలల్లో పార్కింగ్ సౌకర్యం అధికముగా ఉంది. ఆలయానికి ప్రక్కనే ఇరుకుగానున్నచోట ప్రారంభించిన అతని భోజనశాలలో ద్విచక్ర వాహనాలను నిలిపేందుకు కూడ తగినంత చోటు లేదు. అందువలన ఆ భోజనశాలకు జనం రాలేదు. అతను, తన తప్పును అవగతం చేసు కోకుండా, ''జనానికి రుచికరంగా తినాలనే ఆలోచనే లేదు. ఈ జనం కోసమే కదా నేను ఇంత రుచిగా వంటలు చేయిస్తున్నాను. ఈ విష యాన్ని ఈ జనం అర్థం చేసుకోరే... మూర్ఖులు...'' అంటూ జనంపై నిందారోపణ చేయడం మొదలుపెట్టాడు. ఏవిధమైన పెట్టుబడికి సంబంధించిన నిర్ణయానికి ముందు, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

- **మొదటి సమాచారాన్ని నమ్మడం :** ఒకతను సరుకులు కొనడానికి దుకాణానికి వెళ్ళాడు. ఇతను కొనాలనుకున్నదానిని ఆ దుకాణములో 500 రూపాయల ధర అని చెప్పారు. ఆ ప్రక్కనున్న దుకాణానికి వెళితే 450 రూపాయలు అని చెప్పారు. 'ఆ వస్తువు విలువను అందరూ చాలా ఎక్కువగా చెబుతున్నారు' అని భావించిన అతను, మూడవ దుకాణానికి వెళ్ళి 400 రూపాయలకు బేరమా డటం జరుగుతుంటుంది. ఒక పనిని చేయమని ఒకతనికి చెప్పిన ప్పుడు, ''మూడు రోజులలో ముగిస్తాను'' అని చెబుతాడు. మూడు రోజుల తరువాత ''ఇంకా రెండు రోజులు పడుతుంది'' అని అతను చెప్పినప్పుడు, చికాకుగా అనిపిస్తుంది. ప్రారంభంలోనే అతను ''ఐదు రోజులవుతుంది'' అని చెప్పివున్నట్లయితే, చికాకు తలెత్తదు. నిజం ఏమిటనే విషయాన్ని పరిశీలించాలి తప్ప, మొదట వినిన ఏ ఒక్క సమాచారాన్నైనా నమ్మకూడదు.

- **గుర్తున్నవాటిని విశ్వసించడం :** దారుణమైన ఒక విమాన ప్రమాదాన్ని గురించి చదివినట్లయితే, ఆ వార్త ఎన్నోరోజులపాటు గుర్తుఉంటూనేఉంటుంది. తత్ఫలితంగా 'విమానంలో పయనించడం ప్రమాదకరం అని పలువురు భావిస్తుంటారు. అయితే, రహదారి మరియు రైలు ప్రమాదాల మరణాలు దానికంటే అధికం. చెప్పా లంటే, అన్ని పయనాలలో భద్రతతో కూడినది విమాన పయనమే. అయితే మనస్సులో బలంగా ముద్రితమైన ఆ వార్త, దానిని నమ్మ కుండా వుండేవిధంగా చేస్తుంటుంది. ఈవిధంగానే ఎవరో ఒక స్నేహి తుడు, ఎప్పుడో చెప్పిన విషయాన్ని పెట్టుకుని, ఒక పనిని కఠినమైన దని నమ్ముతుంటాము. ఒక భోజనాన్ని సరిగ్గా లేదని అంటుంటాం. మనం ఒక విషయాన్ని ఒకవిధంగా గుర్తుంచుకున్నందువలన అది ఏ మాత్రం నిజం కాదు.



- **నష్టాలను తలుచుకుంటూ భయపడటం :** ఒక విజయం ద్వారా లభించే సంతోషానందాలకంటే, అపజయంతో అనుభవించే వేదన చాలా పెద్దది. పలు వురు విజయగాథలను మాత్రమే చదువుతున్నారు. సదరు విజేతలను మాత్రమే అనుసరిస్తుంటారు. ఒక విజేత సాధించిన అదే విషయాన్ని చేసి అపజయాన్ని పొందినవారి సంఖ్య అధికం. విజయాన్ని అందరూ వేడుక చేసుకుంటుండటంవలన దానికివెలుగు లభించడంవలన అంద రికీ తెలుస్తోంది. అపజయం చీకటిలో మాయమైపోతుంటుంది. అప జయాలను పొందినవారి జీవితచరిత్రలను తెలుసుకోవాలి. ●



# యౌవన అనుభవాలతో నైపుణ్యాన్ని పొందగలరు!

చదువును ముగించి ఉద్యోగానికి వెళ్తుండే ప్రాయంలో కొన్ని జీవిత కళలను నేర్చుకోవడం మంచిది. ఉద్యోగానికి వెళ్ళినప్పటికీ, సొంతగా పరిశ్రమను స్థాపించినప్పటికీ, వ్యాపారం చేసినప్పటికీ ఈ కళలు మీ యొక్క పురోగతికి ఉపయోగపడుతుంటాయి. జీవితంలో సమస్యలు ఎదురుపడకుండా జీవించేందుకు మార్గనిర్దేశం చేస్తుంటాయి. అనుభవాల ద్వారా నేర్చుకోవలసిన పాఠాలు ఇవి :

- మన చుట్టూవున్న మనుషులందరూ తమ గురించిన కలలు మరియు ఆలోచనలలోనే జీవిస్తున్నారు. మీ జీవితాన్ని గురించి వారు కొంచెమైనా అక్కరను చూపించే అవకాశం లేదు. వారితో సంభాషించి మీ కోసం ఒక సాయాన్ని అభ్యర్థించడమో, మీకోసం ఒక పనిని చేయమని అడగటమో చాకచక్యమైన పని. వారిని పొగడుతూనో, అభినందిస్తూనో మీ యొక్క పనిని సాధించుకునేందుకు ప్రయత్నించండి. అదే మీ యొక్క నైపుణ్యమని గుర్తించబడుతుంటుంది.
- కొన్ని సమయాలలో ఆత్మరక్షణ కోసం తగాదా పడవలసి వస్తుంటుంది. ఎవరితో తగాదా పడటం, ఎందుకోసం తగాదా పడాలి, మీ యొక్క న్యాయాన్ని ఏవిధంగా అవగతం చేయాలనే విషయాన్ని గ్రహించి కార్యనిర్వహణ చేయాలి. అందుకోసం ఏ ఒక్కరినీ ద్వేషించవద్దు. ఆ సందర్భములో సదరు తగాదాను గురించి మరచిపోయేందుకు ప్రయత్నించండి. మీ యొక్క సమయం వృథాగా మారిపోదు.
- కొన్నిచోట్ల ఏమీ తెలియనివిధంగా అమాయకత్వంగా ఉంటుండాలి. కొన్నిచోట్ల మీకు తెలిసిన విషయాలను సందర్భాలకు తగినవిధంగా వ్యక్తీకరించాలి. కొంతమంది స్నేహితులతో మనస్సు విప్పి మాట్లాడవచ్చు. కొన్నిచోట్ల రహస్యాలను చెప్పకూడదు. ఎక్కడ, ఏవిధంగా ప్రవర్తించాలి... ఎవరితో ఏమి మాట్లాడాలనే 'కలగలసిపోయే కళ'ను గురించి తెలుసుకోండి.
- ఇతరులను గురించి తెలుసుకునేందుకు ముందు, మనం మన గురించి స్పష్టంగా తెలుసుకోవాలి. అందుకు న్యాయమైన స్వీయవిమర్శలను చేసుకోవాలి. మన బలం ఏమిటి, బలహీనత ఏమిటి, ఏ యే అలవాట్లను వదిలేయాలి, ఎటువంటి మనిషిగా మారాలనే విషయమై స్పష్టతను కలిగివుండటం మన పురోగతికి సాయపడుతుంటుంది.
- ఏ విషయమైనప్పటికీ ప్రశ్నించడం, సందేహించడం, అధికముగా నేర్చుకునేందుకు ప్రయత్నించడం, మన పురోగతికి తగిన మొదటి మెట్టు. ఎవరు, ఏమని చెప్పినప్పటికీ దానికి సంబంధించిన ఆధారాన్ని అన్వేషించండి. ఇష్టాయిష్టాలు లేకుండా దాని గురించి పరిశోధించండి. అది మనకు ఏవిధంగా ఉపయుక్తమైనదనే విషయాన్ని గమనించిన పిదప స్వీకరించండి.
- సంభాషణ ఒక కళ. ఒక విషయాన్ని గురించి ఎలా మాట్లాడటం, ఎప్పుడు మాట్లాడాలి, ఎవరి దగ్గర మాట్లాడాలి అనే విషయాలు సంభాషణకు ప్రాథమిక వ్యాకరణం. అనవసరమైన వివాదాల నుంచి తప్పుకోవడం మన సమయాన్ని, శక్తిని వృథా కాకుండా అడ్డుకోవడం జరుగుతుంటుంది. అవసరమైనచోట మాట్లాడటం ద్వారా మన గురించి ఇతరులకు అర్థమవుతుంటుంది.
- విజయాన్ని వేడుక చేసుకోవడం, అపజయానికి శోకసముద్రములో మునిగిపోవడమనేది అందరికీ అలవాటైన విషయమే. అయితే, కొన్ని విజయాలలో సమస్యలూ దాక్కుని ఉంటుంటాయి. కొన్ని అపజయాలలో అనుభవాలు లభిస్తుంటాయి. విజయాన్ని, అపజయాన్ని ఒకేవిధమైన మానసికస్థితితో చూడటాన్ని అలవాటు చేసుకోవాలి. అవి అందించే పాఠాలను ఏమాత్రం మరువరాదు. ●



# స్మార్ట్ నైపుణ్యమును పొందండి!

సాంకేతిక పురోగతి శిఖరాలను చేరుకుంటోన్న నేటి కాలానికి తగినవిధంగా, స్మార్ట్ నైపుణ్యతతో ఉంటుండేవారే ఏ ఒక్క ఉద్యోగ అవకాశానికైనా తగినవారుగా మారేందుకు కుదురుతుంది. ఉద్యోగ అవకాశం, పరిశ్రమ మరియు వ్యాపారం అంటూ దేనిలోనైనా ముఖ్యమైన స్థానాన్ని పొందేందుకు క్రింద సూచించబడిన నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునేందుకు మీవంతు ప్రయత్నం చేయండి...

**విభిన్నమైన ఆలోచన :** ఒక సమస్య లేక ఇబ్బంది ఎదురైనప్పుడు, చేతులను పిసుక్కుంటూ నిలబడిపోవడం లేక వేరే ఎవరైనా సరిచేస్తారనే ఎదురుచూపుతో మౌనంగా వేచియుండటమనేది సరైన పద్ధతి కాదు. విభిన్నంగా ఆలోచిస్తూ తగిన పరిష్కారాలను కనుగొనే వ్యక్తులకే ప్రముఖ సంస్థలు ఆదరణను చూపిస్తుంటాయి. తమ రంగానికి చెందిన నూతన విషయాలను నేర్చుకుని, ఒక్కొక్క పనికి తగిన విధంగా తగిన నిర్ణయాలను అమలుపరుచగల ప్రతిభ కావాలి.

**నాయకత్వ లక్షణాలు :** ఒక సంస్థలో ఉన్నతస్థాయిలోనున్న వారు మాత్రమే నిర్ణయాన్ని తీసుకోవాలనే పరిస్థితి ఈరోజులలో మారిపోయింది. అందరి సలహాలు స్వీకరించబడుతున్నాయి. బృందంలాగ కలగలసిపోయి పనులను చేస్తుండేచోట, సదరు బృందమే తగిన నిర్ణయాలను తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి అత్యుత్తమ నిర్ణయాలను వ్యక్తీకరించగల ప్రతిభను పొందండి. మీ సంస్థలోని బృందంతో కలగలసిపోతుండటం వలన మీ యొక్క ప్రతిభాపాటవాలను గురించి మిగతా ఉద్యోగులకు అవగతమవుతుంటుంది.

**సమిష్టి కృషి :** తోటివారితో కలసిపోయి పనులను చేసేందుకు ఇష్టపడకుండా ఒంటరిగా ఒకప్రక్కన ఉంటుండేవారిని ఏ ఒక్క సంస్థ కూడ ఇష్టపడదు. అందరినీ ఉత్సాహపరుస్తూ, పనులను చేయిస్తూ, తాము కూడ ఉత్సాహంగా పనులను చేస్తుండే వ్యక్తులే అమూల్యమైన ఆస్తులు. కాబట్టి ఎటువంటి వ్యక్తులతోనైనా కలసిపోయి పని చేసేందుకు సిద్ధంగా ఉండండి.

**సంప్రదింపుల పరిధిలో ఉండటం :** ఒక ముఖ్యమైన సందర్భంలో మీకోసం వెదుకుతున్నప్పుడు, ఎవరైనా మిమ్మల్ని సులభముగా సంప్రదించే విధంగా ఉండండి. క్లిష్టమైన పరిస్థితులలో మీకు అందుతోన్న పనులను వాయిదా వేసేందుకు తగిన కారణాలను వెదుకవద్దు. 'ఇతడిని నమ్మి ఏ పనినైనా అప్పగించవచ్చు'అనే పేరును పొందేందుకు మీవంతు ప్రయత్నం చేయాలి.

**స్పష్టంగా మాట్లాడటం :** ఉన్నత అధికారులతో, తోటి ఉద్యోగులతోనో, తమకంటే క్రింది స్థాయి ఉద్యోగులతోనో, స్పష్టమైన సమాచార పరివర్తన ముఖ్యాతిముఖ్యం. 'రెండూ, రెండూ కూడితే నాలుగు' అనేవిధంగా సులభమైన విషయాలను కూడ స్పష్టంగా వివరించండి.

**వినూత్నంగా చేయడం :** ఎప్పుడూ చేస్తూవుండే ఒక పనిని కూడ వినూత్నమైన పద్ధతిలో చేస్తున్నప్పుడు, అది తేలిగ్గా ముగియవచ్చు. త్వరితంగా చేయవచ్చు. ఈవిధంగా వినూత్నమైన పద్ధతులలో పనులను ముగిస్తూ, సమయాన్ని ఖర్చులను తగ్గించేవారిపట్ల అన్ని సంస్థలకు ఆసక్తి ఉంటుంది. ఆవిధంగా చేస్తున్నప్పుడు పదోన్నతి దానంతటకు అదే లభిస్తుంటుంది.

**సర్దుబాటుతో ఉండటం :** పనివేళను దాటి కొన్నిరోజుల పనులను చక్కబెట్టవలసి వుంటుంది. కొన్ని కొన్ని సమయాలలో మీ పనితోపాటు ఎదుటివారి పనులను కూడ చేయాల్సిన పరిస్థితులు ఎదురుపడవచ్చు. ఈవిధంగా అన్ని సందర్భాలలో సర్దుకుపోతుండే మనస్తత్వంగలవారికి గౌరవమర్యాదలతోపాటు పదోన్నతి లభిస్తుంటుంది. సంస్థలో మంచి పేరు లభిస్తుంటుంది.

**అభివృద్ధిని పెంపొందించడం :** మీరు ఏ రంగంలో ఎటువంటి పనిని చేస్తున్నప్పటికీ, ఆపనికి సంబంధించి మీరు పని చేస్తుండే సంస్థ అభివృద్ధి చెందాలి. మీరు చేస్తుండే పనుల ద్వారా లాభశాతం పెరుగుతుండాలి. అభివృద్ధిలో ఒక స్తంభంలాగ ఉండటం వల్లనే గౌరవ మర్యాదలు పెరుగుతుంటాయి.

**సమాచారాన్ని అందించడం :** నేర్చుకోవడం మరియు అనుభవం ద్వారా పొందే సమాచారాన్ని బాగా గుర్తుపెట్టుకోండి. మీరు పని చేస్తోన్న సంస్థలో పలు సమయాలలో అది అవసరమవుతుంటుంది. 'ఇలాంటి పరిస్థితులలో మనం ఈ నిర్ణయాన్ని తీసుకున్నామే' లేక 'ఇతను ఆవిధంగా నిర్ణయాన్ని తీసుకున్నారు'అని చెప్పి, మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంటుంది.

# విభిన్నముగా ఆలోచించే

లండన్ మహానగరంలో ఒక ప్రాంతంలో 1854 వ సంవత్సరంలో కలరా వ్యాధి వ్యాపించింది. అనేకమంది ఆ వ్యాధి పీడితులైపోయారు. పలువురు ఆసుపత్రులలో చేర్పించబడ్డారు. ఆరోజుల్లో కలరా వ్యాధిని గురించిన వైద్యపరమైన నిజాలు ఎవ్వరికీతెలియవు. అది 'గాలిద్వారావ్యాపించేవ్యాధి' అంటూవైద్యులుభావించారు. గాలిలో దుర్వాసనతో ఆ రోగక్రిములు వ్యాపిస్తూ మనుషులను బాధిస్తున్నాయని భావించారు.

కానీ, జాన్ స్నో అనే వైద్యుడు ఈ విషయాన్ని సందేహించాడు. కలరా వ్యాధిపీడితుల కుటుంబసభ్యులందరితో మాట్లాడాడు. వారి యొక్క చిరునామాలను సేకరించాడు. వాటి ఆధారంగా ఒక మ్యాప్‌ను తయారుచేశాడు. అందరి ఇళ్ళు ఒక ప్రత్యేకించిన వీధిలో మాత్రమే ఉన్నట్లుగా సదరు మ్యాప్ ద్వారా అవగతం చేసుకున్నాడు. వాళ్ళందరికీ చెందిన సాధారణమైన విషయాలు ఏమిటనే విషయాలను అడిగి తెలుసుకుని ఒక పట్టికను తయారుచేసుకున్నాడు. ఒక ప్రత్యేకించిన బహిరంగ కుళాయిలో , అక్కడివాళ్ళందరూ నీటిని పట్టుకుంటున్న విషయం దాని ద్వారా తెలిసింది. దానికి అడుగునున్న బావిని పరిశీలించినప్పుడు, అందులో మురుగునీరు కలుస్తోన్న విషయం కనిపెట్టబడింది. వెంటనే ఆ బావిని మూసివేయించి, వేరే మంచినీటిని వాడటం మొదలుపెట్టగానే కలరా వ్యాధి బాధింపు తగ్గింది.

కలరా వ్యాధి అనేది నీటి ద్వారా వ్యాపించే ఒక వ్యాధి అనే విషయాన్ని జాన్ స్నో ఈ విధంగానే కనిపెట్టాడు. అందువల్లనే జాన్ స్నోను 'సాంక్రమిక రోగ విజ్ఞానం స్థాపక పితామహుడు' అని కీర్తిస్తుంటారు. ఆయన చేసిన ఈ పరిశోధనల పిదప 'కుళాయిల ద్వారా అత్యంత భద్రంగా నీటిని సరఫరా చేయాలి' అనే పద్ధతి అమలులోకి వచ్చింది. ఆరోగ్యవంతమైన పరిస్థితులను కల్పించడంలో, అంటువ్యాధుల వ్యాప్తి నిరోధించబడింది. ప్రాణాలను కోల్పోయే పరిస్థితులనుంచి రక్షణ కల్పించబడింది.

మిగతా వైద్యుల దగ్గరున్న సమాచారానికంటే జాన్ స్నో దగ్గర ఎటువంటి అదనపు సమాచారం లేదు. మిగతావారికంటే అతను పెద్దగా చదువుకోలేదు. అయితే ఇతరులు చూడని ఒక దృక్కోణంలో ఆయన ఈ సమస్యను పరిశీలించాడు. ఇతరులు ఆలోచించని దిశలో ఆయన ఆలోచిస్తూ అందుకు తగిన కారణాలను వెదకడం జరిగింది.

సాధారణంగా ఏ రంగంలోనైనా మంచి అనుభవాన్ని పొందడమనేది అత్యుత్తమమని చెబుతుంటారు. అయితే, కొందరికి సదరు అనుభవమే విరోధిగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే, 'ఈవిధంగా ఒక సమస్య ఎదురైనప్పుడు, దానిని ఈవిధంగా పరిష్కరించాలి' అంటూ అనుభవం ఒకరికి నేర్పిస్తుంటుంది. కాబట్టి, అతను దానిని గురించి తప్ప వేరే పరిష్కారాలను గురించి ఆలోచించడు. దీనిని ఆంగ్లంలో 'హ్యామర్ రూల్' (సుత్తి నియమం) అని అంటుంటారు. ఒకరి చేతుల్లో సుత్తి మాత్రమే ఉన్నట్లయితే, అతని కన్నులకు కనబడేవన్నీ మేకులలాగానే కనిపిస్తుంటాయి. అన్నింటినీ అతను సుత్తితో కొట్టాలని చూస్తుంటాడు. సుత్తి అవసరం లేని విషయానికి కూడ అతను సుత్తినే ఉపయోగిస్తుంటాడు. అతని దృష్టికి వేరే ఏవిధమైన పరిష్కారం కనిపించదు. అతని ఆలోచన ఒకే దిశలో కొనసాగుతుంటుంది. ఆ విషయంలో ఎటువంటి పురోగతి ఉండదు.

వేర్వేరు దృక్కోణాలలో చూడగలిగే శక్తిని పొందాలి. అదే జీవితాన్ని అర్థం చేసుకునే విధంగా చేసి, అన్నింటినీ సరిగ్గా చేసేవిధంగా సాయపడుతుంటుంది. ఒకతను దారుణమైన నిర్ణయాన్నితీసుకుంటున్నాడు, ఇంకొకతను మంచి నిర్ణయాన్నితీసుకుంటున్నాడు. ఒకతను సమస్యను చూసి స్తబ్దంగా నిలబడిపోతున్నాడు. ఇంకొకతను సమస్యకు తగిన పరిష్కారాన్ని కనుగొని పురోగమిస్తున్నాడు. ఇద్దరినీ విభిన్నంగా చూపించేది కఠోరశ్రమో, స్మార్ట్ కృషియో కాదు. విభిన్నంగా ఆలోచించడం మాత్రమే.

ఆ నైపుణ్యాన్ని పొందడం ఎలాగ?!



# సౌఖ్యాన్ని సృష్టించండి!



- ❖ మీరు ఒక పనిని చేసి సాధించాలనుకుంటున్నారు. దానిని మీరు చేయలేరని కొంత మంది చెబుతున్నారు. మీరు దానిని చేయాలని కోరుకున్నట్లయితే, చేయగలమనే నమ్మకం ఉన్నట్లయితే, ప్రయత్నించి దానిని చేసి చూపించండి. దానికంటే గొప్ప సంతోషం వేరే దేనిలో లేదు.
- ❖ మీ జీవితాన్ని పూర్తిగా చూడండి. భూతకాలం, వర్తమానకాలం, భవిష్యత్‌కాలం అంటూ విభజించి చూడవద్దు. అన్నింటికీ సంబంధం ఉంది. కొన్ని విషయాలను గర్వంగా, కొన్ని విషయాలను అవమానంగా భావించే ఆలోచన తలెత్తకూడదు.
- ❖ కొన్నిసార్లు మీరు కోరుకున్నవన్నీ లభించకపోవచ్చు; కృంగిపోవద్దు. ఇతరులకు కూడ ఈవిధంగానే జరుగుతుంటుంది. కొన్నిసార్లు మీరు చేయాలనుకునే పనులను చేయలేకపోవచ్చు; విరక్తి భావన వద్దు. మీరు చేయగలగిన పనులను ఇతరులకంటే అత్యుత్తమంగా చేయండి.
- ❖ ఆదాయం కోసం మీరు ఏదో ఒక రంగంలో ఉన్నప్పటికీ, మీరు బాగా ఇష్టపడుతుండే ఒక విషయాన్ని రోజూ కాసేపైనా చేయండి. అది మీ యొక్క మనోనేత్రాలను తెరిచి, విభిన్నంగా ఆలోచించేవిధంగా ప్రోత్సహిస్తుంటుంది.
- ❖ మీకు గౌరవమర్యాదలు లభించని ఒక ప్రదేశంలో, గౌరవమర్యాదలు కోసం ఎదురు చూస్తూ వేచియుండవద్దు. మిమ్మల్ని ప్రధానంగా భావించని ఏ ఒక్కరికీ, మీ యొక్క ప్రాధాన్యతను అవగతం చేయాలని ఆశించవద్దు. మనుషులు, వస్తువులు, పరిస్థితులు అంటూ అన్నింటిలో అత్యుత్తమమైనవానిని ఎంపిక చేసి, దానితో మీకొక గుర్తింపును ఏర్పరుచుకునే ప్రయత్నాన్ని చేయండి.
- ❖ మీలాగ ఉంటుండే మనుషులతో మాత్రమే కలసిపోకుండా, జీవనశైలి, మానసికస్థితి అంటూ అన్నింటిలో వ్యతిరేకభావనలతో ఉంటుండే వారితో కూడ సందిగ్ధత లేకుండా కలసిపోయేందుకు ప్రయత్నించండి. వారు ఒక్కొక్క విషయాన్ని ఏవిధంగా ఎదుర్కొంటున్నారు, ఏవిధంగా నిర్ణయాలను తీసుకుంటున్నారనే విషయాలను పరిశీలిస్తే, మీకు కొత్త కొత్త విషయాలు తెలుస్తుంటాయి.
- ❖ మీ యొక్క సమస్యలను ఇతరులకు చెబుతూ, గొణుగుతూ ఉండవద్దు; కొంత మంది దానిని ఏమాత్రం పట్టించుకోరు; ఇంకొంతమంది మీ గొణుగుళ్ళను వింటూ ఆనందిస్తుంటారు. మీ యొక్క సమస్యలకు మీరే తగిన పరిష్కారాలను వెదకండి. లేకపోతే మీపట్ల అక్కరను చూపించే, సరైన పరిష్కారాలను సూచించే వ్యక్తుల కోసం వెదకండి.
- ❖ ఎప్పుడూ ఖచ్చితముగా సైనికవీరులులాగ క్రమశిక్షణతో ఉండాలని అనుకోవద్దు. ఎప్పుడూ అన్ని విషయాలను తేలిగ్గా భావించవద్దు. పరిస్థితులకు తగినవిధంగా మారేందుకు ప్రయత్నించండి.
- ❖ మాట్లాడటం కంటే అధికంగా చెవియొగ్గి వినండి. ఎదుటివారి దృష్టిని మీవైపుకు త్రిప్పుకోవాలని భావించకుండా అన్నింటినీ పరిశీలించడాన్ని అలవాటు చేసుకోండి. మీ మనస్సులో విభిన్నమైన ఆలోచనలు తలెత్తుతుంటాయి.
- ❖ ఒక్కొక్క క్షణాన్ని అనుభవిస్తూ జీవించండి. ఇంకా పలు సంవత్సరాల తదనంతరం రానున్న భవిష్యత్తును గురించి కల్పనాయుతమైన కోటలను నిర్మించకుండా, వర్తమానకాలంలో జీవించండి. అప్పుడే ఈ క్షణంలో చేయాల్సిన పనులపై మీరు నూరు శాతం శ్రద్ధాభక్తులను చూపిస్తుంటారు.
- ❖ దేనిని చేసినప్పటికీ, అందులో మీ యొక్క నిరంతరకృషి ఉండేవిధంగా చేయాలి. మీ యొక్క శక్తికి ఏమి చేయగలరో, దానికంటే అధికంగా ప్రయత్నాలను చేయండి. ●



# ఉద్యోగాని పొందేందుకు అవసరమయ్యే నైపుణ్యాలు!

ఆపిల్ కంప్యూటర్ సంస్థకు అధ్యక్షునిగానున్న స్టీవ్ జాబ్స్, తమ సంస్థకు చెందిన రెండవ దశ అధ్యక్షులకు తరచుగా చెబుతుండే ఒక సంఘటన ప్రసిద్ధి చెందింది. ఒకరోజు స్టీవ్ జాబ్స్ యొక్క కార్యాలయ గది శుభ్రం చేయబడలేదు. చెత్తబుట్టలోని చెత్త కూడ అలాగే ఉంది. పారిశుద్ధ్య కార్మికుని పిలిచిన స్టీవ్ జాబ్స్ విషయమేమిటని అడిగాడు. ''పొద్దున్నే ఎప్పటిలాగానే వచ్చి, తలుపు తెరిచి గదిని శుభ్రం చేయాలని ప్రయత్నించాను. కానీ, తలుపుకు తాళాన్ని మార్చారనుకుంటాను. నా దగ్గర కొత్త తాళంబుర్రకు చెందిన తాళంచెవి లేదు. అందుకనే శుభ్రం చేయలేకపోయాను'' అంటూ కారణాన్ని చెప్పాడు సదరు పారిశుద్ధ్య కార్మికుడు.

''రాత్రి తాళంబుర్రను మార్చిన విషయం నిజమే. ఆ పారిశుద్ధ్య కార్మికుడు వెంటనే సెక్యూరిటీకి చెప్పివున్నట్లయితే, కొత్త తాళంచెవిని తీసుకొచ్చి తాళంబుర్రను తీసి, తలుపును తెరిచివుండేవాడు. ఆ పారిశుద్ధ్య కార్మికునికి తన పనిని ముగించాలనే భావన లేదు. ఒక కారణం చాలు అన్నట్లుగా ప్రవర్తించాడు. అయితే ఒక పనిని ముగించకుండా పోవడానికీ, ఒకపని అపజయాన్ని పొందడానికీ కారణాలను మాత్రమే చెబుతుండేవారిని ఏ ఒక్క సంస్థలు ఇష్టపడవు'' అంటూ జరిగిన విషయాన్ని సూచిస్తూ, తమ సంస్థ ఉద్యోగులకు తగినవిధంగా పురోగతికి సంబంధించిన సూచనలను చెప్పాడు స్టీవ్ జాబ్స్.

ఎక్కువమంది ఉద్యోగాన్ని వెదుకుతున్నట్లుగానే, తమకు అర్హత గల వ్యక్తులు కావాలనే భావనతో సంస్థలు కూడ ఇంకొకప్రక్క వెదుకుతుంటాయి. ఈ ఎదురుచూపులు తగినవిధంగా ఉంటుండే తరుణాలలో, ఒకరికి ఉద్యోగం దొరుకుతుంది. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను తెలుసుకునివుండటం, ఆంగ్లభాషా పరిజ్ఞానం, మార్కెటింగ్ ప్రతిభ వంటి ఒక ఉద్యోగానికి తగిన ప్రత్యేకమైన అర్హతలను దాటుకుని, ఒకరిలో ఎటువంటి నైపుణ్యాలు ఉంటే ఉద్యోగం దొరుకుతుంది?

- **సమాచార పరివర్తన నైపుణ్యం :** ఒక విషయాన్ని స్పష్టముగా అవగతం చేసుకుని ఎదుటివారికి వివరించి చెప్పగలిగిన నైపుణ్యం కావాలి. తోటి ఉద్యోగులతో, పనికి సంబంధించి, సంప్రదించి మాట్లాడాల్సిన వారందరితో వివరణాత్మకంగా సంభాషించగలిగే నైపుణ్యం కావాలి. కోపం, విసుగు వంటి వ్యతిరేక భావనలను వ్యక్తీకరించకుండా సంభాషించడం ముఖ్యాతిముఖ్యం. 'మీకు లోన్ కావాలా?' అంటూ రెండు మూడుసార్లు ఫోన్ చేసి, మర్యాదపూర్వకంగా మాట్లాడుతుండే ఉద్యోగులతో మనం ఎంత విసుగ్గా మాట్లాడినప్పటికీ, వారు అణకువతోనే మాట్లాడుతుంటారు. అదే సమాచార పరివర్తన నైపుణ్యం. సదరు నైపుణ్యంతో మనం లోన్ తీసుకునే విధంగా చేస్తుంటారు.

- **పరిశీలించే నైపుణ్యం :** మాట్లాడేవిధంగానే, ఇతరుల సంభాషణను ఓపిగ్గా పరిశీలిస్తుండాలి. 'మనం చెబుతోన్న విషయాలను ఈయన అక్కరతో చెవియొగ్గి వింటున్నాడు' అనే భావనను, మనతో మాట్లాడుతోన్నవారి మనస్సులలో ఏర్పరచాలి. ముఖ్యమైన విషయాలను వ్రాసి పెట్టుకోవచ్చు. పనికి సంబంధించి ఒకరితో మాట్లాడుతున్నప్పుడు, ఇవన్నీ చేస్తుండేవారినే అందరూ ఇష్టపడుతుంటారు. వారికి తగిన గౌరవమర్యాదలు లభిస్తుంటాయి.

● **సాంకేతిక నైపుణ్యం :** సాధారణమైన పనులలో కూడ సాంకేతికత కలగలసిపోతోన్న కాలం ఇది. కార్యాలయంలోనివారం దరూ గణిని యంత్రంలో టైప్ చేస్తున్నప్పుడు 'నేనిప్పుడు చేత్తోనే వ్రాస్తాను'అంటూ మంకుపట్టు పడుతుండే ఒకరికి ఏ ఒక్క సంస్థలో ఆదరణ లభించదు. వస్తుండే ఈ-మెయిల్స్‌కు ఏవిధంగా జవాబులు వ్రాయాలనే విషయం తెలియకుండా సందిగ్ధతకు లోనవుతుండే ఒక రిని మిగతావారు దగ్గరకు రానీయరు. ఏ పనినైనా ఇతరులకంటే త్వరి తంగా ముగించే పద్ధతులు తెలిసినవారికి ఉద్యోగం దొరుకుతుంది.

● **మర్యాదపూర్వకమైన సేవ నైపుణ్యం :** చేసే పనికి సంబం ధించి పలు రకాలైన మనుషులతో మాట్లాడవలసివుంటుంది. సంస్థకు చెందిన వాడకందారులతో మాట్లాడుతున్నప్పుడు, వారు చెప్పే ఫిర్యా దులను శ్రద్ధాభక్తులతో విని, వాటిని పరిష్కరించాలి. తప్పు చేసిన ఉద్యోగులను, వారి యొక్క తప్పులను అవగతం చేసేందుకు మాట్లాడు డుతున్నప్పుడు మాటలను జాగ్రత్తగా ఉపయోగించాలి. సరఫరా దారులు (సప్లైయర్స్), వినియోగదారులు అంటూ సంస్థతో వ్యాపార రీత్యా సంబంధం కలిగిన వ్యక్తులతో మర్యాదపూర్వకంగా, అణకువతో వారిని ఆకర్షించే విధంగా మాట్లాడాలి.

● **కలగలసిపోయే నైపుణ్యం :** నేటి పరిస్థితులలో ఎవ్వరూ, విడిగా ప్రక్కకు తొలగిపోయేందుకు కుదరదు. బృందంతో కలగలసి పోయినప్పుడే పనులను చక్కబెట్టవచ్చు. పలు కార్యాలయాల్లో ఇటు వంటి టీమ్‌వర్క్ పద్ధతులు వచ్చేశాయి. ఆవిధంగా లేనిచోట కూడ ఎదుటివారి సాయంతో పనులను చక్కబెట్టాలి. మీ యొక్క సాయం కూడ ఎదుటివారికి అవసరమవుతుంటుంది. కాబట్టి తోటి ఉద్యోగు లతో కలగలసిపోయే నైపుణ్యాన్ని కలిగివుండాలి.

● **సమయపాలన నైపుణ్యం :** అందరూ ఖచ్చితమైన సమ యానికి వస్తుండే ఒక కార్యాలయంలో, ఎప్పుడూ ఆలస్యంగా వస్తుండే ఒక వ్యక్తిని ఏ ఒక్కరూ ఇష్టపడరు. అదేవిధంగా ఏ ఒక్క పనిని నిర్దే శించిన సమయానికి ముగించకుండా వాయిదా వేస్తుండే వ్యక్తులను, సంస్థ ఇష్టపడదు. కాబట్టి సమయపాలన నైపుణ్యం అత్యంత ప్రధాన మైన విషయం. ఎట్టి పరిస్థితులలో సమయపాలన విషయంలో అశ్రద్ధ తగదు. ఈ నైపుణ్యాన్ని చక్కగా పాటించాలి.

● **కార్యనిర్వహణ నైపుణ్యం :** పనులను ఏవిధంగా ముగించా లనే విషయమై ఖచ్చితంగా పథకరచన చేయడం, సరైన నిర్ణయాలను తీసుకోవడం, ధైర్యంతో రిస్క్‌ను తీసుకోవడం, ఏ పనిని ఎవరు చక్కగా చేస్తారనే విషయాన్ని తెలుసుకుని, వారికి సదరు బాధ్యతలను అప్ప గించడం, ఎదుటివారికి వివరించి చెప్పడం, తమకు తెలిసిన సమా చారాన్ని అందరితో పంచుకోవడం, అవసరానికి తగినవిధంగా అధిక సమయంపాటు కృషి చేయడం మొదలైనవన్నీ కార్యనిర్వహణ నైపు ణ్యాలు. ఇవి ఎటువంటి పనికైనా అవసరమవుతుండే నైపుణ్యాలు.

● **పరిష్కారాలను వెదికే నైపుణ్యం :** ఒక సమస్య ఎదురై నప్పుడు, 'ఏం చేయాలి?'అనుకుంటూ తలపై చేతులను పెట్టుకుని కూర్చున్నందువలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. 'దీనికి పరి ష్కారం ఏమిటి?' అని ఎదుటివారిని అడుగుతూ వారిని ఇబ్బంది పెట్టకూడదు. సమస్యను ఎదుర్కోకుండా దానినుంచి తప్పుకునేం దుకు ప్రయత్నించకూడదు. సహనముతో, అన్ని విధాలైన దృక్కోణా లతో సమస్యలను పరిశీలించి సరైన పరిష్కారాన్ని ఖచ్చితంగా అమలు పరిచే నైపుణ్యం, చేసే పనికి అత్యంతావశ్యకం. ఈ నైపుణ్యాన్ని కలిగి వుండటమనేదే మీ యొక్క బలం. ●


**తేటతెలుపు చందా...**

**మహిళా దినోత్సవం ప్రత్యేక తగ్గింపు!**



మార్చి 8 వ తేదీన వేడుక చేసుకుంటుండే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తేటతెలుపు మాసపత్రిక చందా మొత్తంలో ఈ సంవత్సరానికి చందా చెల్లించే మహిళలకు ప్రత్యేక తగ్గింపు అందించబడుతోంది.

ఒక సంవత్సర చందా : రూ. ~~280~~/–
మహిళలకు తగ్గింపు చందా : రూ. 150/–

రెండు సంవత్సరాలకు చందా : రూ. ~~380~~/–
మహిళలకు తగ్గింపు చందా : రూ. 300/–

ఈ తగ్గింపును పూర్తిగా ఉపయోగించుకుని, మహిళలు తమను, తమ కుటుంబాన్ని, బంధుమిత్రులను చక్కగా చూసుకుంటూ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరుకుంటున్నాము. (చందా చెల్లించే విధానాన్ని గురించి 23 - వ పేజీలో చూడగలరు)

# సమయపాలనను పాటించే నైపుణ్యాన్ని పొందండి!

ఒకవిద్యార్థి ఎప్పుడూ కళాశాలకు ఆలస్యంగా వస్తుంటాడు. శుభ్రమైన దుస్తులను ధరించడు. ఉదయం అల్పాహారాన్ని తినే సమయం లేకుండా హడావుడిగా చెమటతో తడిసిపోయి వస్తుంటాడు. కళాశాలలో ఇవ్వబడుతుండే ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం ముగించడు. ఎప్పుడూ ప్రొఫెసర్ దగ్గర 'సారీ' అని చెబుతుంటాడు.

అయితే, అతను చక్కగా చదివే విద్యార్థే. అందరితో ఆప్యాయంగా కలసిపోతుంటాడు. అతని సహజ లక్షణాలపట్ల తరగతి అధ్యాపకునికి మర్యాద ఉంది. ఆయన సదరు విద్యార్థిని విడిగా పిలిచి, విషయం ఏమిటని అడిగాడు. అందుకు సదరు విద్యార్థి, ''దేనినైనా చేసేందుకు నాకు తగిన సమయం లేదు'' అని జవాబిచ్చాడు. ''నువ్వు నీ యొక్క సమయాన్ని ఏం చేస్తున్నావు?'' అని ప్రొఫెసర్ ప్రశ్నించాడు. ఆ విద్యార్థి జవాబు చెప్పలేకపోయాడు. ఆ విద్యార్థి సరిగ్గా పథక రచన చేసి ఏ ఒక్క పనిని సరిగ్గా చేయలేకపోతున్నాడనే విషయాన్ని ఆ ప్రొఫెసర్ గ్రహించడం జరిగింది.

కాబట్టి అతనికి హితోపదేశం చేశాడు. ''నీకు సంబంధించిన ఒక రోజును కాయగూరల బుట్టలాగ ఊహించుకో. అందులో అన్నింటినీ పెట్టుకోవడమనేది సరైనదే. కానీ, దేనిని ముందుగా పెట్టాలి, దేనిని చివరగా పెట్టాలి అనే ఒక పద్ధతి ఉంది. కోడిగ్రుడ్లను ముందుగా పెట్టి, మిగతా కాయగూరలను వాటిపై పెడితే మనకే నష్టం. కోడిగ్రుడ్లను పై భాగంలో పెట్టినట్లయితే, పగిలిపోకుండా ఉంటాయి. అదేవిధంగా ముఖ్యమైన విషయాలకు ప్రథమస్థానాన్ని కల్పించు. ముందుగా ఆ యా పనులను చేసి ముగించు. వాటిని వాయిదా వేసుకుంటూ పోతే, జీవితంలో నీకు పెద్ద నష్టం ఎదురవుతుంటుంది'' అని వివరించాడు.

'కోడిగ్రుడ్లను ముందుగా పెట్టవద్దు' అనే హితోపదేశం అత్యంత ముఖ్యమైనది. సమయపాలన నైపుణ్యాన్ని నేర్పిస్తుంటుంది. సమయపాలన చేయడమనేది చాలా క్లిష్టమైన విషయం. మనం ఊరకనే ఉన్నప్పుడు డబ్బులు మన చేతుల్లో భద్రంగా ఉంటాయి. అయితే, మనం ఊరకనే ఉన్నప్పటికీ కాలం ఖర్చైపోతూనేవుంటుంది. దానిని ఊరకనే ఖర్చు చేయకుండా ఉపయుక్తమైన విధంగా ఖర్చు చేయడమే సమయపాలన. అందుకోసం ఏం చేయాలి?

- మీ మనస్సులో అనేకమైన ఐడియాలు తలెత్తుతుంటాయి. అన్నింటినీ అత్యుత్తమంగా భావిస్తూ, కార్యనిర్వహణ చేయాలని భావించవద్దు. అన్ని మార్గాలలో ఒకే సమయంలో వెళ్ళాలని ఆశించే ఒక వ్యక్తి, చివరకు ఏ ఒక్క ఊరుకు చేరుకోలేడు. జీవితంలో మీకు ఏది ముఖ్యమని అనిపిస్తుంటుందో, దానిని సాధించేందుకు తగిన ఐడియాలను మాత్రం చేసేందుకు ప్రయత్నించండి.






• 'సమయం లేదు' అంటూ ఎట్టి పరిస్థితులలో చెప్పవద్దు. ఎవ్వరికీ సమయం ఖాళీ అవడం లేదు. 'చేసేందుకు సులభంగా ఉంది', 'దీనిని చేయాలని ఇష్టపడుతున్నాను'అనే కారణాల కోసం కొంతమంది కొన్ని కొన్ని పనులను వెనువెంటనే చేస్తుంటారు. ముఖ్యమైన పనులను వాయిదా వేస్తుంటారు. ఆవిధంగా కాకుండా, అత్యవసరమైన పనులకు ప్రాధాన్యతను ఇవ్వండి.

• 'సమయం దొరికినప్పుడు దీనిని చూద్దాం'అంటూ ఏ ఒక్క విషయాన్నీ వాయిదా వేయవద్దు. మన యొక్క సమయం, మనం ఊహించని విధంగా ఖర్చు అవుతుంటుంది. 'ఈరోజు మనం ముగించాల్సిన ముఖ్యమైన పనులు ఏమిటి?'అంటూ రోజూ ఒక పట్టికను వేసుకుని పనులను ముగించండి.

• కొన్ని కొన్ని రోజులలో మీరు ఉత్సాహముగా ఎన్నో గంటలపాటు పని చేసేందుకు కుదురుతుంటుంది. మనస్సు ఆవిధంగా అంకితభావంతో ఉన్నప్పుడు, అనుకున్నదానికంటే ఎక్కువ పనులను చేసి ముగించండి. కొన్ని రోజులలో మనస్సు నీరసముగా ఉంటుంటుంది. అప్పుడు పనులు మెల్లగానే జరుగుతుంటాయి. ఆ విషయమై కలత చెందవద్దు.

• ఒకే సమయంలో పలువిధాలైన పనులను చేసేందుకు ప్రయత్నించవద్దు. మన మనస్సు ఒక సమయంలో ఒక విషయంపైనే శ్రద్ధాభక్తులను చూపించగల లక్షణాన్ని కలిగివుంటుంది. ఒక విషయం నుంచి ఇంకొక విషయానికి మన మెదడులోని దృక్కోణం మారేందుకు కాస్తంత సమయం అవసరమవుతుంటుంది. ఒకే సమయంలో రెండు, మూడు పనులను చేస్తున్నప్పుడు, ఏ ఒక్క పనిని పరిపూర్ణంగా చేసేందుకు కుదరదు. మెదడు కూడ అలసిపోతుంటుంది.

• ఈరోజు ఏవేవి ముఖ్యమైనవి, ఏవేవి అత్యంతావశ్యకం, అదనపు సమయం లభిస్తే ఏం చేయాలంటూ అన్నింటినీ గూర్చి తగిన పథక రచన చేయండి. ఏ ఒక్క పనిని మరచిపోకుండా చేసేందుకు ఈ పట్టిక సాయపడుతుంటుంది.

• ముఖ్యమైన విషయాలను వ్రాసి పెట్టుకోండి. ఒక పనిని చేస్తున్నప్పుడు, ఇంకొక పనిని గురించిన ఆలోచన మనస్సులో తలెత్తవచ్చు. వెంటనే దీని నుంచి దానివైపుకు మారినట్లయితే, రెండు పనులను సరిగ్గా ముగించేందుకు కుదరకపోవచ్చు. కాబట్టి మరచిపోకుండా ఉండేందుకు, దానిని గురించి వ్రాసిపెట్టుకోండి. సమయం దొరికినప్పుడు దానిని తీసుకుని చూడండి.

• ఒకరోజులో ఎనిమిది లేక పదిగంటలపాటు ఒకరు పని చేయవచ్చు. కానీ, పూర్తిగా దృష్టిని కేంద్రీకరించి, వేగాతివేగంగా పని చేసే సమయం అనేది, అందులో సగానికి తక్కువగానే ఉంటుంది. ఆ సమయంలో చాలా ముఖ్యమైన పనులను చేసి ముగించండి.

• అన్ని పనులను అత్యుత్తమముగా చేయడమే మన పని అని భావించవద్దు. అత్యవసరంగా ఈరోజే ముగించాల్సిన ఒక పనిని ఒక స్థాయికి ఈరోజే ముగించడం మంచిది. దానిని మరింత ఉత్తమంగా రేపటికి చేసి ముగించవచ్చు. అయితే, ఆవిధంగా చేయడం వలన ఎటువంటి ఫలితం ఉండదు. పనిలో సమయపాలన కంటే ఫలితాన్ని ముఖ్యమైన విషయంగా చూడండి.

• ఎక్కువసేపు పనిని చేస్తుండేవారే అత్యుత్తమ ఉద్యోగులు అని భావించవద్దు. నాలుగు గంటల సమయంలో తమ పనిని అత్యుత్తమముగా ముగించేవారు కూడ ఉన్నారు. అదే పనిని పదిగంటలపాటు చేసినప్పటికీ, పూర్తిగా ముగించలేక అవస్థలు పడేవారూ ఉంటుంటారు. మీ యొక్క సహజస్థితికి తగినవిధంగా పనులను చేస్తూ ముగించండి.

• అత్యంత శ్రద్ధాభక్తులతో చేయాల్సిన పనులు, సాధారణంగా చేయాల్సిన పనులు అంటూ రెండింటిని విభజించుకోండి. మొదటి రకపు పనులను ఒకరోజు ప్రారంభదశలోనే చేసి ముగించేందుకు ప్రయత్నించండి. మధ్యాహ్నం పైన అలసటగా అనిపిస్తున్నప్పుడు సాధారణమైన పనులను చేసి ముగించండి.

• ఏ రెండు పనులు ఒకేస్థాయికి ముఖ్యమైనవిగా ఉండవు. ఏ సమయంలో ఏ పని ముఖ్యమనే విషయాన్ని గ్రహించి, ఆ పనిని నిర్దేశించిన కాలములో చేయండి.

• ఎప్పుడైనా చేయవచ్చుననే ఉద్దేశ్యంతో ఏ ఒక్క పనిని వాయిదా వేయవద్దు. ఎలాంటి పని అయినప్పటికీ, దానికంటూ ఒక సమయాన్ని నిర్ణయించుకుని, ఆలోపు ఆ పనిని ముగించండి.

• చేయాలనుకునే పనులను సరైన సమయానికి చేసి ముగించాలంటే సమయపాలన అత్యంతావశ్యకం. ఒక పనిని మొదలుపెట్టినప్పుడు, ఎటువంటి అడ్డంకులు లేకుండా యాభై నిముషాలపాటు ఏకాగ్రతతో పని చేయాలి. ఆ తరువాత ఒక పది నిముషాలపాటు విశ్రాంతి తీసుకోవడం మంచిది.

• ఉద్యోగము చేసే చోట విజయాన్ని సాధించడంలో సమయపాలన ముఖ్యమైన పాత్రను పోషిస్తుంటుంది. మీకు అప్పగించిన పనిని సమయానికి చేసి ముగించినప్పుడు, మీ యొక్క నిబద్ధత, నిజాయితీ ఉన్నత అధికారులకు అవగతమవుతుంటుంది.

• నేటి తీవ్రమైన పోటీ ప్రపంచంలో సమయానికి పనులను పూర్తి చేయాలి. లేకపోతే అపజయాలే ఎదురవుతుంటాయి. కాబట్టి ఈ విషయాన్ని అవగతం చేసుకుని, సమయపాలనను పాటించాలి. ●

# నైపుణ్యాలను వెదికే మార్గాలు!



- విజేతగా ఎదగాలని అనుకోవద్దు. గౌరవనీయమైన వ్యక్తిగా సరైన మార్గంలో పురోగమించండి. విజయం మిమ్మల్ని వెదుక్కుంటూ వస్తుంది.
- డబ్బుల వర్షం కురవడమనేది విజయం యొక్క కొలబద్ద కాదు! మీరు విజయాన్ని అందుకుంటే డబ్బులు వాటంతటకు అవే వస్తాయి. అదేవిధంగా సంతోషం అనేది విజయం వెనుకనే రావడం లేదు. మీరు సంతోషంగా ఉన్నట్లయితే విజయం దానంతటకు అదే వస్తుంది.
- తమ లక్ష్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, స్పష్టతతో, క్రమశిక్షణతో ఆ దిశగా పురోగమించేవారి దగ్గర, విజయం నిరంతరంగా ఉంటుంటుంది.
- ఒకరు అత్యుత్తమ విజేతగా రాణించాలంటే, అతను జీవితపర్యంతమూ అభ్యసనం చేస్తూనేవుండాలి. ఇటువంటి స్వీయ అభ్యసనం అనేది పాఠశాల, కళాశాలలో పొందే విద్యను దాటిన ఉన్నతమైన విద్య.
- మిమ్ములను విజేతగా మార్చడంలో మీ యొక్క శరీరము, మనస్సు ముఖ్యమైన పాత్రను పోషిస్తుంటాయి. కాబట్టి రెండింటినీ ఆరోగ్యవంతంగా ఉంచుకోవాలి. మనస్సుకు, శరీరానికీ తగినంత శక్తిని అందించండి.
- మీరు పాటించే పద్ధతులే విజయానికి సంబంధించిన రహస్యం. చెడు అలవాట్లను వదిలేయడమే విజయం యొక్క తలుపులను తెరిచేందుకైన తాళంచెవి. మంచి పద్ధతులు విలువైన విజయాన్ని అందిస్తుంటాయి.
- పలువురు విజేతలు, తాము సరైన మార్గంలో వెళ్తున్నామా అనే విషయాన్ని శ్రద్ధాభక్తులతో పరిశీలిస్తూనేవుంటారు. తమ గురించి తాము స్పష్టంగా అవగతం చేసుకుని కార్యనిర్వహణ చేస్తుంటారు. ఒక పనిని, తాము ఎందుకు చేస్తున్నామనే విషయంలో వారికి స్పష్టత ఉంటుంటుంది. దానిని ఎప్పటిలోపు సాధించాలనే విషయానికి సంబంధించిన లక్ష్యం ఉంటుంటుంది.
- మీ యొక్క జీవితం అత్యుత్తమంగా ఉండాలనే విషయమై అధికమైన శ్రద్ధాభక్తులు మీ మనస్సులోనే ఉండాలి. మీరు తప్ప వేరెవ్వరూ మీరు చేసే పనుల యొక్క ప్రతిఫలాలకు బాధ్యతను వహించేందుకు కుదరదు.
- మిగతావారికంటే మీకు మీరే అధికమైన ప్రాధాన్యతను అందించాల్సివుంటుంది. మిగతావారికంటే మిమ్మల్ని మీరే అధికంగా అభిమానించండి. ఇది స్వార్థం కాదు. తనను తాను గౌరవించుకుంటుండే వ్యక్తే, ఇతరులను కూడ చక్కగా గౌరవించడం జరుగుతుంటుంది.
- 'ఇది మీవల్ల కుదరదు'అంటూ ఎదుటివారు చెప్పే విషయాన్ని విని కృంగిపోవద్దు. మీ యొక్క బలం ఏమిటి, మీరు ఏ పనిని చక్కగా చేయగలరనే విషయం మీకు స్పష్టంగా తెలుసు. కాబట్టి మీ యొక్క అంతరాత్మ చెప్పే విషయాన్ని వినండి.
- మిగతావాళ్ళు చేస్తుండే పనులను, అదేవిధంగా చేస్తుండే వారు, మిగతావారిని దాటుకుని అత్యుత్తమ విజయాన్ని అందుకునేందుకు కుదరదు. అందరూ చక్రాలను రూపొందించుకున్నట్లయితే, మీరు కారులను రూపొందించండి. ఎదుటివారు చేయని, దానికంటే ఉన్నతమైన ఒక పనిని చేయడం ద్వారానే అత్యుత్తమ విజయాన్ని పొందేందుకు అత్యుత్తమ మార్గం.
- సాంకేతిక పరిజ్ఞానాన్ని మీ యొక్క పనికి, నేర్చుకునేందుకు ఉపయోగించండి. కాలక్షేపాలకు అధిక సమయాన్ని ఉపయోగించడాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించుకోండి. వారములో నాలుగు గంటలపాటైనా చరవాణి, దృశ్యశ్రవణ యంత్రం ఏదీ లేకుండా విడిగా కూర్చుని చదివేందుకు, ఆలోచించేందుకు సమయాన్ని కేటాయించండి.
- బాగా ఖర్చు చేయండి. మీ సమయాన్ని, డబ్బులను ఉపయుక్తమైన విషయాల కోసం ఖర్చు చేయండి. బాగా ఖర్చు చేస్తున్నప్పుడు, మీకు మరింతగా తిరిగి లభిస్తుంటాయి. ●



# సంతోషాన్ని సంపాయించే ప్రతిభ!

ఊరులో ఒక ప్రసిద్ధ బేకరీ ఉంది. ఒకప్రక్క కేకులు, బిస్కెట్లు, తీపి పదార్థాలు మరియు కారం కలిపిన పదార్థాలు విక్రయించబడుతుంటాయి. ఇంకొకప్రక్క టీకొట్టు ఉంటుంది. సాయంత్రంపూట వడలు, బజ్జీలు అంటూ వ్యాపారం కొనసాగుతుంటుంది. అన్నీ రుచిగా, కల్తీ లేకుండా ఉండటం వలన నిత్యం ఆ కొట్టు ముందు జనం గుమిగూడుతూనేవుంటుంటారు.

ఆ కొట్టుకి పేరు ఫలకం వంటిది ఏమీ లేదు. అయితే, ఆ ఊరు ప్రజలందరూ ఆ కొట్టుని 'జాలీ కొట్టు' అని చెబుతుంటారు. దాని వెనుక ఒక కారణం ఉంది. ఆ కొట్టు యజమాని ఎప్పుడూ చిరునవ్వులను చిందించే వదనంతోనే ఉంటుంటాడు. 10 రూపాయలకు బిస్కెట్లు కొనుక్కునేందుకు వచ్చిన వ్యక్తిని, 1000 రూపాయలకు తీపి పదార్థాలను కొనుక్కునేందుకు వచ్చిన వ్యక్తిని, సరిసమమైన గౌరవ మర్యాదలతో ఆహ్వానిస్తుంటాడు. కొట్టు ముందు ఎక్కువ గుంపు చేరినప్పటికీ, అతను ఆందోళన చెందడు. ''ఇక్కడ చూడు, అక్కడే ఊరకే నిలబడ్డావెందుకు?'' అంటూ పనిమనుషులను తిట్టడు. కొన్నికొన్ని సార్లు వానాకాలంలో సరైన వ్యాపారం లేకపోవడంతో పదార్థాలు పేరుకుపోతుంటాయి. ఒకేరోజులో చెడిపోయే అవకాశం వున్న ఆహార పదార్థాలను కుప్పతొట్టెలో వేయాల్సిన పరిస్థితులు ఎదురవుతుంటాయి. అటువంటి నష్టాలు ఎదురైనప్పటికీ, ఎట్టి పరిస్థితులలో అతను ఆందోళన చెందడమనేది జరుగదు.

ఆ కొట్టు యజమాని తన చొక్కాకు 'ఈ ప్రపంచంలో సంతోషంగా ఉంటుండేది నేనే' అనే బ్యాడ్జ్‌ను తగిలించుకుని వుంటాడు. కొట్టులోని పనివాళ్ళకు కూడ అటువంటి బ్యాడ్జ్‌లు తగిలించబడివుంటాయి.

ఒకసారి పొరుగూరు నుంచి ఆ దారిలో వచ్చిన ఒక వ్యాపారి, స్నాక్స్, కాఫీని స్వీకరించేందుకు ఆ కొట్టుకు వచ్చాడు. కొట్టు యజమాని, పనివాళ్ళ ప్రవర్తనను చూసిన అతనికి ఆశ్చర్యంగా అనిపించింది. ''మీరు ఈ విధంగా ఎలాగ ఉండగలుగుతున్నారు?'' అని ప్రశ్నించాడు.

కొట్టు యజమాని దానికి సుదీర్ఘమైన వివరణను ఇచ్చాడు... ''ఈ ప్రపంచంలో గొప్ప ధనవంతునిగా కావాలని ఆశిస్తేనే, నాలో ఆందోళన మొదలవుతుంటుంది. నిద్ర చెడిపోతుంది. అన్ని సమయాలలో డబ్బు వెనుకనే పరుగులు పెడుతుండే మానసిక స్థితి మొదలవుతుంటుంది. ఎక్కువమందితో పోటీపడవలసి వుంటుంది. అయితే, 'ప్రపంచంలో అధికమైన సంతోషానందాలతో ఉండేది ఎవరు?' అంటూ నాతో పోటీ పడేందుకు ఏ ఒక్కరూ ఆసక్తిని చూపించడం లేదు.

ఈవిధంగా వ్యాపారాన్ని చేసే అవకాశం నాకు లభించింది. దీని ద్వారా కొంతమందికి ఉద్యోగాలను కల్పించే అవకాశం లభించింది. అందరూ ఉత్సాహంతో పనులను చేయడం వలన ఆహార పదార్థాలను రుచిగా, నాణ్యతతో చేసేందుకు కుదురుతోంది. మా కొట్టుకు ప్రజలు ఎలాంటి మానసిక స్థితితో వచ్చినప్పటికీ, సంతోషానందాలను పొందుతుంటారు. ఈవిధంగా లభించే మానసిక తృప్తి చాలా పెద్దది.


ఇక్కడకు వస్తుండే కొంతమంది మమ్మల్ని కోపావేశాలకు గురిచేయాలని ప్రయత్నిస్తుంటారు. నవ్వుతూనే వారి యొక్క మనస్తత్వాన్ని మార్చేస్తుంటాము. కొంతమంది కొత్త వ్యక్తులు మా దగ్గర లేని పదార్థాలను అడుగుతుంటారు. ఆ తరువాత వాటిని కొత్తగా వండుతూ, వాటిని కొనుక్కునేందుకు ఇంకా పలు వాడకందారులను పొందుతుంటాము. రేపటి వాతావరణం ఎలాగ ఉంటుందనే విషయాన్ని గురించి, ఈరోజు దానికి తగినవిధంగా సిద్ధపడటమనేది కష్టమే. అయితే, ఆశావహదృక్పథంతో ఈ సవాళ్ళను ఎదుర్కొంటున్నాం'' అంటూ వివరించాడు ఆ కొట్టు యజమాని.

సంతోషాన్ని సంపాయించే ప్రతిభ ఉన్నట్లయితే, మిగతావన్నీ వాటంతటకవే వస్తుంటాయి!

## జాగ్రత్తగా చూసి అడుగుపెట్టు!



ఒక సాధువు యొక్క సీనియర్ శిష్యులు ఇద్దరూ, చేపలను పట్టేందుకు కాలువలో పడవకు తెడ్డు వేసు కుంటూ వెళ్ళారు. ఆశ్రమములో కొత్తగా వచ్చి చేరిన శిష్యుడు కూడ వాళ్ళిద్దరి వెంట వెళ్ళాడు. ఎక్కువ చేపలను పడుతూ, పడవలోని బుట్టలలో పెట్టుకోసాగారు. ఒక దశలో గేలానికి తగిలించడానికి తగిన ఎరలు ఖాళీయై పోయాయి. సీనియర్ శిష్యులలో ఒకతను ''నేను వెళ్ళి ఎరలను తీసుకొస్తాను''అని చెప్పి, ఆ పడవలోనుంచి కాలువలో అడుగుపెట్టాడు. ఆశ్చర్యం... అతను కాలువ నీళ్ళలో మునిగిపోలేదు, ఈత కొట్టనూ లేదు. నీళ్ళపైన నడుచుకుంటూ ఒడ్డుకు చేరుకుని, ఎరలను తీసుకుని మరలా నీళ్ళపైన నడుచుకుంటూ వచ్చి, పడవను



## ఫీనిక్స్‌లాగ పైకి లేవండి!

క్రింద పడిపోవడం తప్పు కాదు; బంతిలాగ వెంటనే పైకి లేవకుండా, పడినచోటే ఉండి పోవడం తప్పు. ఈరోజు ప్రపంచంలో నెంబర్ 1 ధనవంతుడు అనే గౌరవనీయమైన స్థానాన్ని చేరుకున్న ఎలాన్ మస్క్, ఈవిధంగా ఎన్నోసార్లు క్రిందపడి, పైకిలేచిన వ్యక్తే! PayPal అనే సంస్థలో ఒక ఉద్యోగిగా తన పయనాన్ని ప్రారంభించిన ఎలాన్ మస్క్, తన పనిని చక్కగా చేయడానికి సంబంధించి ఉన్నతాధికారితో తగాదా పడటం వలన ఆయన ఉద్యోగం నుంచి తొలగించబడ్డాడు. ఆ తదనంతరం మలేరియా వ్యాధి సోకి, మెదడు వరకు బాధింపు ఎదుర య్యింది. ఆరునెలల చికిత్సకు అనంతరం ప్రాణాలతో బయటపడ్డాడు.

ఆ తరువాత తన సాంకేతిక పరిజ్ఞానంతో సంపాయించిన డబ్బులన్నింటినీ పెట్టుబడిగా పెట్టి, 'స్పేస్ ఎక్స్'అనే ప్రైవేట్ అంతరిక్ష సంస్థను ప్రారంభించాడు. అతను పంపించిన మొదటి మూడు అంతరిక్ష నౌకలు చెడిపోయి, పగిలి చెదరిపోయాయి. సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారందరూ వెనక్కి వెళ్ళిపోయారు. ఆ తరువాత ఒకే రాకెట్‌ను పంపిచేందుకు మాత్రమే డబ్బులు ఉన్నాయి. అది కూడ పని చేయకపోతే వీధిలో నిలబడాల్సిన పరిస్థితి. అయినప్పటికీ రిస్క్ తీసుకుని, అంతరిక్ష నౌకను పనిచేయించి విజయాన్ని సాధించాడు.

ఆ తదనంతరం ఆయన టెస్లా కారుల సంస్థను ప్రారంభించాడు. ఆయన సంస్థ రూపొం దించిన ఎలెక్ట్రిక్ కారుల ధరలు అధికంగా ఉండటంతో ప్రజలు ఇష్టపడలేదు. పెద్ద నష్టాన్ని సంభాలించేందుకు ఆయన, తమ జీవితపర్యంతం సంపాయించిన మొత్తాన్ని ఆ సంస్థలో పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి. అదీ చాలకపోవడంతో స్నేహితుల దగ్గర చాలా అప్పులు చేశాడు. చివరకు ఏదోరకంగా అమెరికన్ ప్రజలు ఆయన ఉత్పత్తి చేయించిన కారులను ఇష్టపడటంతో ఎలాన్ మస్క్ సమస్యల నుంచి బయటపడినట్లయ్యింది. ఈవిధంగా రిస్క్ తీసుకుని నష్టాలు ఎదురైనప్పటికీ, ఫీనిక్స్ పక్షిలాక పైకి లేచే శక్తియుక్తులు ఉన్నందువల్లనే ఆయన ప్రపంచంలో గొప్ప ధనవంతునిగా గుర్తింపును పొందడం జరిగింది.

చేరుకున్నాడు. కొత్తగా వచ్చిన శిష్యుడు ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

ఆ తదనంతరం ఒక గంటలోపు ఆ ఎరలు కూడ ఖాళీయైపోయే స్థాయికి చేపలను పట్టారు. ఈసారి ఇంకొక సీనియర్ శిష్యుడు కాలువ ఒడ్డుకు అదేవిధంగా నీటిపై నడుచుకుంటూ వెళ్ళి, ఎరలను తీసుకుని వచ్చాడు. ఈసారి కూడ కొత్త శిష్యులు ఆశ్చర్యంలో మునిగిపోయాడు. ఈ విషయమై సీనియర్ శిష్యులను అడగాలని అనుకున్నప్పటికీ, అతను అడగలేదు. ఈ సాధువుకు శిష్యులుగా చేరేవారందరూ భక్తితో ఆయనను ప్రార్థించినట్లయితే, ఈ శక్తి లభిస్తుందని నమ్మాడు.

ఆ తరువాత ఎరలు ఖాళీయైపోవడంతో, ''నేను ఒడ్డుకు వెళ్ళి తీసుకొస్తాను''అంటూ పైకి లేచాడు కొత్త శిష్యుడు. తమ గురువైన సాధువును మనస్సులో ప్రార్థిస్తూ, చేతులను జోడించి, కళ్ళు మూసుకుని నమస్కరించాడు. తన సీనియర్ శిష్యులలాగానే పడవ నుంచి నీళ్ళలోకి అడుగుపెట్టాడు. మరుక్షణమే కాలువలో మునిగిపోయాడు. నానాతిప్పలు పడి ఈదుకుంటూ పైకి రాగానే, సీనియర్ శిష్యులు పెద్దగా అరిచారు. ''నీకు భక్తి ఉంటే ఉండనీయ్! అయితే, కాలువ నీళ్ళల్లో ఏర్పాటు చేయబడిన రాళ్ళను చూసి, వాటిపై కాళ్ళు పెట్టుకుంటూ వెళ్ళు. ఇది ఎన్నో సంవత్సరాలుగా ఈ గ్రామప్రజలు ఉపయోగిస్తోన్న దారి''అని చెప్పారు. అప్పుడే వాళ్ళు 'నీటిలో నడిచిన రహస్యం ' ఆ కొత్త శిష్యునికి అర్థమయ్యింది.

ఎదుటివారి విజయాలను ఆశ్చర్యంతో చూస్తూవుండిపోకుండా, వారు ఆ యా విజయాలను ఏవిధంగా సాధించారనే విషయాన్ని గమనించండి. మీరు కూడ అటువంటి నైపుణ్యాన్ని పొందగలరు.

## స్వప్నమూ ఆసక్తి!

రాజేష్‌కు ఐ.ఐ.టి లో చేరి చదువుకోవాలనేది లక్ష్యం. అందుకోసం ప్రసిద్ధి చెందిన ఒక కోచింగ్ సెంటర్‌లో చేరి, ప్రవేశ పరీక్ష కోసం చదివాడు. అతను తరగతిలో ఫస్ట్ మార్కులను పొందే ప్రతిభావంతుడైన విద్యార్థే. అయినప్పటికీ, లక్షల లెక్కన ఖర్చు చేసి చదివినప్పటికీ, అతను ఐ.ఐ.టి లో చేరే స్థాయికి మార్కులను పొందలేకపోయాడు. వేరే దారిలేక స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో చేరాడు. తన లక్ష్యం విషయంలో సర్దుకుపోవడమనేది తప్పలేదు.

కొన్నిరోజుల తరువాత అతడిని వెదుక్కుంటూ ఒక యువకుడు వచ్చాడు. ''అన్నా, నేను ఐ.ఐ.టి లో చేరాలని ఆశపడుతున్నాను. నాకు, కోచింగ్‌కు వెళ్ళేంతగా వసతి సౌకర్యాలు లేవు. మీరు కోచింగ్‌కు వెళ్ళినప్పుడు చదువుకున్న పుస్తకాలను నాకివ్వగలరా? నేను ఆ పుస్తకాలను చదివి ఎంట్రెన్స్ పరీక్షను వ్రాసి చూస్తాను''అని చెప్పాడు.



ఆ యువకుడు రాజేష్‌కు పరిచయస్థుడే. ప్రక్కనున్న ఏరియాలో ఉంటుండే పేదింటి యువకుడు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. 'మనం కోచింగ్‌కు వెళ్ళి కూడ సాధించలేకపోయాము. ఇతను ఏం చేయగలడు? ఏమంత గొప్పగా సాధించగలడు? కానీ, అతని ఆసక్తిని అభినందించాలి'అని మనస్సులో భావించి, అన్ని పుస్తకాలను అతని చేతుల్లో పెట్టి మనఃస్ఫూర్తిగా తన అభినందనలను తెలియజేశాడు. ఏవిధంగా పరీక్ష వ్రాయాలనే విషయాన్ని వివరించి చెప్పాడు. రాజేష్ చెప్పిన విషయాలు పేదింటి యువకునిగా బాగా సాయపడ్డాయి.

మరుసటి సంవత్సరం ఆ యువకుడు ఆనందభాష్పాలతో వచ్చి రాజేష్ ఇంటి తలుపును తట్టాడు. అతని చేతుల్లో స్వీట్ బాక్స్ ఉంది. ''నేను పాసయ్యాను అన్నా! నాకు చెన్నై ఐ.ఐ.టి లో సీటు దొరికింది''అని చెప్పాడు. రాజేష్‌కు సంతోషం, ఆశ్చర్యం. ఆ యువకునితో మాట్లాడినప్పుడు, అతని మనస్సులోనున్న కల, ఆసక్తే అతడిని ఐ.ఐ.టి పరీక్షలో గెలిపించే ప్రతిభను అందించాయనే విషయం రాజేష్‌కు అర్థమయ్యింది.

కాబట్టి కలలు కనాలి, అనుకున్నదానిని సాధించాలి!

# తిరస్కరణలను అధిగమించి విజయాన్ని సాధించిన విజేత!



ఒక చిన్న పట్టణంలో నగల దుకాణాన్ని నిర్వహించిన ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించింది షకీరా. ఒకదశలో వ్యాపారములో నష్టం ఏర్పడటంతో కారు, ఇల్లు అంటూ అన్నింటినీ అమ్మి వేయాల్సిన స్థితికి చేరుకుంది ఆ కుటుంబం. తల్లిదండ్రులు పేదరికముతో అవస్థలు పడుతూ, షకీరాను కొన్ని సంవత్సరాలపాటు ఆమె యొక్క మేనమామ ఇంట్లో జీవించేవిధంగా చేశారు. అనంతరం తల్లి దండ్రుల దగ్గరకు చేరుకున్న షకీరా, ''మనం ఎందుకు పేదవాళ్ళుగా ఉంటున్నాం?''అని తండ్రిని అడిగింది. సొంతిల్లు లేకుండా నివసిస్తోన్న నిరుపేదలను చూపించిన ఆ తండ్రి, ''వీళ్ళకంటే మనం ఫర్వాలేదు''అని బదులిచ్చాడు. ఆ క్షణం నుంచే పేదరికం నుంచి బయటపడాలని గట్టిగా నిర్ణయించుకుంది షకీరా.

ఎనిమిదేళ్ళ ప్రాయంలో పాఠశాల సంగీత బృందంలో చేరింది షకీరా. అయితే ''నీ గొంతు పాడేందుకు తగినవిధంగా లేదు''అంటూ పాఠశాల అధ్యాపకులు ఆమెను తిరస్కరించారు. ఏమరుపాటుతో ఇంటికి చేరుకున్న షకీరాను ఆమె తండ్రి ఉత్సాహపరుస్తూ, ''నువ్వు కోరుకున్నదానిని తప్పకుండా సాధించు''అంటూ సంగీతం, నాట్యకళలను ఆమె అభ్యసించేందుకు తగిన ఏర్పాట్లను చేశాడు. అప్పుడే షకీరాకు తన యొక్క ప్రతిభాపాటవాలను గురించిన సరైన అవగాహన కలిగింది. ఆమె మనస్సులో ఆత్మవిశ్వాసం బలపడింది.

ప్రారంభదశలో షకీరా విడుదల చేసిన రెండు మ్యూజిక్ ఆల్బమ్స్‌కు పెద్దగా ఆదరణ లభించలేదు. కానీ, ఆమె ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. మూడవ ఆల్బమ్‌ను తను అనుకున్నట్లుగా రూపొందించింది. అది త్వరితంగా 30 లక్షలకు పైగా అమ్ముడుపోయి, షకీరాకు కీర్తిప్రతిష్ఠలను అందించాయి. ఆ తదనంతరం ఆమె ఉన్నత శిఖరాలను చేరుకుంది. ఇవాళ కొలంబియా అనే దేశానికి షకీరా ఒక గుర్తింపు. ఆమెను పలువురు 'లాటిన్ అమెరికా సంగీతపు మహారాణి'అని కీర్తిస్తుంటారు. ఆమె పాటలను ఆస్వాదించేందుకే పలువురు స్పానిష్ భాషను నేర్చుకుంటున్నారు. 36 సంవత్సరాలుగా సంగీతం ద్వారా అధిక మొత్తాన్ని సంపాయిస్తోన్న మహిళామణులలో షకీరా ఒకరుగా గుర్తించబడటం గొప్ప విషయం.

తన ప్రతిభ పట్ల నమ్మకం కలిగినవారు, దాని ద్వారా తమ యొక్క కలలను నిజం చేసుకునేందుకు కుదురుతుందనే విషయానికి సంబంధించి షకీరా ఒక ప్రత్యక్షసాక్షి. మీ ప్రతిభాపాటవాలను మెరుగుపరుచుకునేందుకు, క్రింద సూచించిన విషయాలను తప్పక పొందేందుకు ప్రయత్నించండి :

- మీరు ఏ రంగంలో ఉన్నప్పటికీ, సరైన నిర్ణయాలను తీసుకునేందుకు అవసరమైన స్థాయికి, అందులోని నూతన విషయాలను నేర్చుకునేందుకు ప్రయత్నించండి.
- ఎప్పుడూ భావోద్వేగాలను అదుపులో పెట్టుకోండి. భావోద్వేగపు వేగంలో ప్రశాంతతను కోల్పోయి నిరాశావహ భావనలతో ప్రవర్తించవద్దు.
- మీరు ఇప్పటివరకు పొందిన అనుభవాల ఆధారంగా మీ యొక్క అంతరాత్మ, మిమ్ములను సరైన మార్గంలో నడిపిస్తుంటుంది. కాబట్టి ముఖ్యమైన సందర్భాల్లో మీ అంతరాత్మ చెప్పేది వినండి.
- మీలో నిప్పుకణిక లాగ రగులుతోన్న ప్రోత్సాహాన్ని కోల్పోవద్దు. ఒక చిన్న నిప్పురవ్వ కూడ ఒక ఊరు యొక్క ఆకలిని తీర్చగల, ఆరని పొయ్యిలాగ మారే శక్తిని కలిగివుంటుంది.
- ఎంతటిక్లిష్టపరిస్థితులలోనైనా, ఇబ్బందులలోనైనా, దారుణమైన అపజయాల సమయాలలో కూడ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు. అన్ని రాత్రుల తదనంతరం పగలు మొదలవుతుంటుంది.
- ఏదితప్పు, ఏదిసరైనదనే విషయాన్నితెలుసుకుని సరైనమార్గంలో పయనించండి. ఋజువర్తనతో దేనినైనా పద్ధతి ప్రకారం చేయడమనేది విజయాన్ని అందిస్తుంటుంది. వినూత్న విషయాలను గురించి ఆలోచించండి. వినూత్నంగా ఆలోచిస్తూ కార్యనిర్వహణ చేస్తుండేవారిని, విజయాలు వెదుక్కుంటూ వస్తాయి. ఏ పనినైనా దృఢచిత్తంతో, వెనక్కితగ్గకుంగా ముగించాలి.



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL


RAMRAJ
VESTS
BRIEFS I TRUNKS
ACTIVE FIT
VEST

Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing 1st of every month.

